నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 3 ఫిబ్రవరి 2024 : పేజీలు 13

## లూర్ధు మాత తిరుణాళ్ళ పతాకావిష్కరణ

**-భక్తితో తల్లి దీవెనలు పొందండి - పాదర్ స్వర్ణ బెర్నార్డ్, గాలి బోస్కో..**



**కడప మేజర్ న్యూస్:** నగరంలోని మరియాపురంలో వెలసిన లూర్ధు మాత తిరుణాల ఈనెల 10,11 తేదీల్లో జరుగనున్న నేపథ్యంలో శుక్రవారం నివదిన ప్రార్థనల్లో బాగంగా ఫాస్వర్ణ బెర్నార్డ్ పతాకాన్ని ఆవిష్కరించి తిరుణాల మహోత్సవాలను ప్రారంభించారు అనంతరం జరిగిన పూజలో ఫాదర్‌గాలి బోస్కో ప్రసంగించారు ఆది నుంచి కథోళిక సాంప్రదాయంలో మరియ మాతకు విశిష్ట స్థానం ఉందని చెప్పారు కథోళికులు ఆమెను అనేక పేర్లతో, బిరుదులతో కీర్తిస్తారన్నారు మరియ మాత పేరుతో ఎన్నో పండుగలు, ఉత్సవాలు జరుపుకుంటారని చెప్పారు ఇందులో భాగంగా మరియాపురంలో వెలసిన మిగతా 2లో

అరాచక వైసిపి పాలనకు చరగీతం పాడుదాం




రాహుల్ గాంధీ పై దాడి దుర్మార్గమైన చర్య




సంక్షేమ సారధికి సహకరించండి : మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి




## జాతీయ క్రికెట్‌కు కట్టా సుబ్బయ్య ఎంపిక



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** ఈనెల 10 నుండి 11 వరకు జాతీయస్థాయిలో రాజస్థాన్లో జరగబోవు నేషనల్ డిజేబుల్ క్రికెట్‌కు లక్కిరెడ్డిపల్లికు చెందిన దివ్యాంగుడు కట్టాసుబ్బయ్య ఎంపికైనట్లు ఇండియన్ కెప్టెన్ వసంత్ కుమార్ తెలిపి నట్లు సుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భం గా ఏడాది క్రితం కడపలో జిల్లా దివ్యాం గుల క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో కట్టా సుబ్బయ్య బ్యాట్స్మెన్‌గా ఎంపికయ్యారు. అనంతరం ఆగస్టులో రాష్ట్రస్థాయి దివ్యాం గుల క్రికెట్‌పోటీలు విశాఖపట్నంలో జరిగాయి. ఈ టోర్నీ ఎంపికయ్యారు. ఈనెల 10, 11వ తేదీలలో రాజస్థాన్ బోర్డు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న టోర్నీలో సుబ్బయ్య పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ ఎంపిక పట్ల జిల్లా దివ్యాంగులు సుబ్బయ్య శివకోటీలు ప్రోత్సహించారని వీరి ఆశలు నెరవేర్చి ప్రపంచ దేశాల్లో జరగబోవు క్రికెట్ టోర్నమెంట్లలో పాల్గొంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఓటరు జాబితా పెండింగ్ ఫారాలను

# త్వరితగతిన పరిష్కరిస్తాం

**-పోలింగ్ కేంద్రాలలో వందశాతం కనీస సౌకర్యాల ఏర్పాటుకు కృషి**

**-జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో తుది ఓటరు జాబితా ప్రచురించిన పిదప అందిన ఫారాలను పక్కగా పరిశీలన చేసి త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం విజయవాడలోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి "2024 తుది ఓటరు జాబితా"లో మార్పులు చేర్పులు, దరఖాస్తుల పరిష్కారం, 18-19 యువ ఓటర్లు నమోదు, ఎన్నికల సన్నద్ధతలో భాగంగా మానవ వనరులు ఎన్నికల శిక్షణ, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాల కల్పన, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వెబ్ కాస్టింగ్, ఈవీఎం వివి ప్యాట్ల భద్రత, ఎన్నికల నిర్వహణఖర్చు తదితర అంశాలపై రాష్ట్రఎన్నికల ప్రధానాధికారి, చీఫ్ ఎలెక్టోరల్ అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ రాజకమల్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2024 తుది ఓటరు జాబితా ప్రచురించిన పిదప రాజకీయ పార్టీలు, ఇతరుల నుంచి అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఇంకనూ సుమారు 16,500 దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందన్నారు. వీటిని పూర్తిగా పరిశీలించిన పిదప త్వరితగతిన పరిష్కరిస్తామని మిగతా 2లో



## బీసీ కులాలకు జగన్ ప్రభుత్వం వెన్నుపోటు

**-మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్**

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో శుక్రవారం తంబళ్లపల్లి నియోజకవర్గం ఇన్చార్జి శంకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు మూడు రోడ్ల కూడలి నుండి జాతీయ రహదారిపై తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు డప్పు వాయిద్యాలతో భారీ ర్యాలీ కేజీఎన్ కళ్యాణమండపం వరకువెళ్లి బీసీ జయహో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలోనే మిగతా 2లో




## నూతన ఆరోగ్యశ్రీకార్డు పరిమితి

# రూ.25 లక్షలకు పెంపు

**-ఎమ్మెల్యే రాచమల్లు**



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఒకటో వార్డు సచివాలయం నందు ఏపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 25 లక్షలకు పెంపు, నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్నిఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణి చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఇది చరిత్రాత్మక నిర్ణయం. ఆరోగ్యం, విద్య అన్నవి ప్రజలకు ఒక హక్కుగా లభించాలి. ఈ హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. అందుకనే అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వం ఈ అంశాలపై విశేష కృషి చేసింది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వంచేస్తున్న ఖర్చులే దీనికి ఉదాహరణ. దీంట్లో భాగంగానే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకూ ఉచిత చికిత్స కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎవరికి ఎలాంటి వైద్యం అవసరమైనా రూ. 25 లక్షల వరకూ చికిత్స ఉచితంగా లభిస్తుందన్న భరోసా ఇవ్వాలి. అత్యంత మానవీయ దృక్పథంతో ప్రభుత్వం ఈ విషయంలో ముందడుగు వేస్తోంది. వైఎస్సార్ఆరోగ్యశ్రీ కార్డు ఉందంటే ఆ వ్యక్తికి రూ. 25 లక్షలు వరకూ వైద్యం మిగతా 2లో

# రాహుల్ గాంధీ పై దాడి దుర్మార్గమైన చర్య

## -కాంగ్రెస్ పార్టీలోకి ఎవరొచ్చినా ఆహ్వానిస్తాం

## -మాజీ ఎమ్మెల్యే పిఎం కమలమ్మ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల లోని తన స్వగృహంలో శుక్రవారం బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు పి ఎం కమలమ్మ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర చేస్తున్న తరుణంలో బిజెపి దాని అనుబంధ పార్టీలు దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని ఇది ఎంతవరకు సబబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం కొరకు అనేక పోరాటాలు చేసిందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు సైతం తన ప్రాణాలను లెక్కచేయక దేశంకోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఇదే తరహాలో రాహుల్ గాంధీదేశం కొరకు పార్టీకొరకు అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పిసిసి అధ్యక్షురాలిగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి తనయ వైయస్ షర్మిల బాధ్యతలు స్వీకరించాక కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహం వచ్చిందన్నారు.షర్మిల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని అలాగే పాత నాయకులంతా తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని ఆమె తెలిపారు. 2009లో రాజశేఖర్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో చేరి బద్వేల్ శాసన సభ్యురాలిగా గెలిచామన్నారు. అలాగే 2014-19 లలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందన్నారు. 2024 లో కూడా కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిగా పోటీ చేస్తానని అధిష్టానానికి అప్లికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. బద్వేల్ నియోజకవర్గానికి మా కుటుంబం మా శక్తి మేరకు సేవలు అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరొచ్చినా ఆహ్వానిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ కమల్‌ప్రభాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# టిడిపిలోనికి పలు కుటుంబాలు చేరిక



**కొండాపురం మేజర్ న్యూస్:** కొండాపురం మండలం యనమల చింతల గ్రామంలో రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలను జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భూపేష్ రెడ్డినీ భాణ సంచా పేల్చి, డప్పు వాయిద్యాలతో భారీ జన సందోహం మధ్య మంగళ హారతి పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం రమేష్ రెడ్డి ఏర్పాటుచేసిన భారీ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆదరాభిమానాలు తమకు మెండుగా ఉన్నాయని జమ్మలమడుగు నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో మీజ నారాయణ రెడ్డి, మీజ శివ నాథ్ రెడ్డి, సీఎం సురేష్ నాయుడు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, తెదేపా మండల అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు నీటి సమస్య రాకుండా కృషి చేయాలి

**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు మున్సిపాలిటీ లో తాగునీటి పై సమీక్షా నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మున్సిపాలిటీ అధికారులు పంపు ఆపరేటర్ లతో వార్డుల వారీగా తాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. తాగునీటి సమస్య ఉన్న వార్డులో సత్వరమే పరిష్కార చర్యలు చేపట్టేలా అధికారులు, పంపు ఆపరేటర్లను ఆదేశించిన చైర్మన్ నీటి సమస్య ఉన్న బోర్లలో సత్వరమే పైపులు దింపాలని, అడ్డంకులు ఉన్నచోట తొలగించాలని, కొత్త బోర్లు వేసేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ అధికారులకు సూచించారు. పంపు ఆపరేటర్లు పనిపట్ల అలసత్వం వహించకుండా నిరంతరం పర్యవేక్షణ చేసి నీటి సమస్య రాకుండా చూడాలని సూచించారు.ఎక్కడ సమస్య ఉన్నా మున్సిపాలిటీ అధికారుల దృష్టికి చైర్మన్ దృష్టికి తీసుకుని రావాలని పరిష్కారం చేస్తానని ఆపరేటర్లకు తెలిపారు. వస్తున్నది ఎండాకాలం కాబట్టి ప్రజలకు నీటి సమస్య రాకుండా అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు గంగ అధికారులు మున్సిపాలిటీ అధికారులు పంపు ఆపరేటర్లు పాల్గొన్నారు.



# ఆర్థిక స్వావలంబన కోసం వైసీపీ కృషి : - ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని ఆర్థిక స్వావలంబన కోసం వైసీపీ కృషి చేస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మైదుకూరు రోడ్డులోని జిన్నా రోడ్డులో 15, 16, 17, 18, 19 వార్డులకు సంబంధించి నాలుగవ విడత ఆసరా పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆసరా కార్యక్రమంలో మెగా చెక్కును ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు తో కలిసి మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళాసంఘాల సభ్యులకు ఆసరా పథకాన్ని అమలు చేశారన్నారు. మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధిస్తూ కుటుంబాలను అభివృద్ధి పరచుకోవాలి అన్నారు. ముఖ్యంగా పిల్లలను బాగా చదివించుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజీ పడడం లేదని ముఖ్యంగా మహిళల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్లు వెంకట సుబ్బారెడ్డి, సరిత, చాంద్ బాష, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**ప్రజలకు ప్రతి రోజు అభివృద్ధి కార్యక్రమాలతోనే పలకరిస్తా- ఎమ్మెల్యే రాచమల్లు**

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు ప్రజలకు ప్రతి రోజు అభివృద్ధి కార్యక్రమాలతోనే పలకరిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డు గురువయ్య తోటలో 11 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, మహిళా నాయకురాల్లు వార్డులోని ప్రజలు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వం వెన్నుపోటు

**(మొదటి పేజీ తరువాయి)**బీసీ కులాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, జగన్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తూ వెన్నుపోటు పొడిచిందని వైకాపా ప్రభుత్వంలో బీసీ కులాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఒక్క బీసీ కార్పొరేషన్ కి కూడా ఒక పైసా డబ్బు విడుదల చేసింది లేదని, కార్పొరేషన్ లో ఉన్న డబ్బులను కూడా వేరే పథకాలకు మళ్లించడం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10% రిజర్వేషన్ తగ్గించారని, 75 మందికి పైగా బీసీలు హత్య చేయబడ్డారని, అనేకమంది బీసీలపై దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. బీసీ కులాలకు చెందిన 14 లక్షల ఎకరాలు అసైన్డ్ భూములను వైకాపా నాయకులు కబ్జా చేసినట్లు తెలిపారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించారని, బీసీ కులాలకు చెందిన స్కాలర్షిప్ ఆదరణ పథకాలను నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రానికి పూర్వ వైభవం లభిస్తుందని తెలిపారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో దాడులు అరాచకాలు పెద్ద ఎత్తున జరుగుతున్న అన్నారు. బీసీలకు ఉన్న పథకాలను అన్ని నిర్వీర్యం చేసి బీసీలకు వైకాపా ప్రభుత్వం అన్యాయం చేసిందని తెలిపారు. రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులను బీసీలకు ఇవ్వకుండా వైకాపా ప్రభుత్వం బీసీలను ఇబ్బందులు పాలు చేసినట్లు తెలిపారు. తంబళ్లపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కోఆర్డినేటర్ సాయినాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన వైకాప ప్రభుత్వం పరిపాలిస్తోందని, వైకాపా ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజలు విసిగి వేసారి పోయారని, వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి తెలుగుదేశం, జనసేన పార్టీని ఆదరించే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ములకలచెరువు టిడిపి పార్టీ మండల కన్వీనర్ పాలగిరి సిద్ధప్ప, కోఆర్డినేటర్ కుడుము శ్రీనివాసులు, రాష్ట్ర వడ్డెర సాధికార సభ్యుడు వల్లపు నాగార్జున, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వల్లిగట్ల వెంకటరమణ, రాయచోటి రజక సాధికార కన్వీనర్ జ్ఞానమూర్తి,రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకరప్ప, రాష్ట్ర యాదవ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కోమటం నాగరాజు,పార్లమెంటు కురబ సాధికార కన్వీనర్ జనార్ధన్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మోడల్ సిద్ధప్ప, పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రెడ్డయ్య,రాజంపేట బీసీ సెల్ లో ఉపాధ్యక్షుడు సురేంద్ర యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి,మండల కన్వీనర్లు సురేంద్ర, నారాయణ స్వామి రెడ్డి,జిట్టా వెంకటరమణ,రెడ్డప్ప రెడ్డి, ఆనంద్ రెడ్డి,బంగారు వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప, జనసేన నాయకుడు నాగరాజు, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు చిన్న కృష్ణ, క్లస్టర్ ఇంచార్జి వైజి రమణ, బేరి శ్రీనివాసులు, కనకంటి ప్రసాదు, వెంకటస్వామి, జెసిబి సుధాకర్, కె.వి.రమణ, నాగమల్లప్ప, సుబ్బి నాయుడు,సుధాకర్ నాయుడు, శివన్న, నారాయణస్వామి, రామకృష్ణ, రాజు,రమణమూర్తి, ముత్తుకూరు మౌలా, రామాంజనేయులు, కేశవులు, రెడ్డప్ప, చెన్నకేశవులు, గంగాదేవి, శ్రీనివాసులు, సుధాకర్ నాయుడు, నాగమల్లప్ప, నారాయణ, కాల మహేష్, కట్ట హరినాథ్ పాల్గొన్నారు.

# త్వరితగతిన పరిష్కరిస్తాం

**(మొదటి పేజీ తరువాయి)** వివరించారు. అలాగే తుది ఓటరు జాబితాపై 604 చేర్పులు, 189 తొలగింపులకు విజ్ఞప్తులు వచ్చాయన్నారు. వీటిని కూడా పరిశీలన పూర్తి చేసి పరిష్కరిసా ్తమన్నారు. జిల్లాలో 18 - 19 సంవత్సరాల యువత 31,700 మందిని నమోదు చేశామ న్నారు. ఇకను సుమారు 19 వేల మంది యువ ఓటర్లను నమోదు చేయాలని అంచనా కలదని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో వందశాతం కనీస సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని గుర్తించిన పోలింగ్ కేంద్రాలలో ప్రస్తుతం 16 కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవని వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ జిల్లాలో అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలనపూర్తిచేసి అందిన అన్నిఫామ్‌లను తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితాకు కృషి చేయాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి కమిషన్ జారీ చేసిన తాజా నిబంధనలు, మార్గదర్శకాలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్ బుక్, చెక్ లిస్టు తదితరాలపై క్షుణ్ణంగా అవగాహన కలిగించుకోవాలని కలెక్టర్లకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ డిఆర్ఓ సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు నియోజకవర్గం జెసిఎస్ ఇన్చార్జిగా యెమిరెడ్డి చంద్రఓబులరెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్:** మైదుకూరు నియోజకవర్గ జెసియస్ బూత్ ఇంచార్జ్‌గా యేమిరెడ్డి చంద్రఓబులరెడ్డిని నియమించినట్లు చంద్ర ఓబులరెడ్డి తెలిపారు.శుక్రవారం మైదుకూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మైదుకూరు నియోజవర్గ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామి రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి ఆదేశాల మేరకు తనను మైదుకూరు నియోజకవర్గ జిసిఎస్ ఇన్చార్జిగా నియమించినట్లు చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. తనకు ఈ పదవి సహకరించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి, మైదుకూరు వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డికి మరియు నియోజకవర్గంలోని వైకాపా నాయకులకు, ప్రజాప్రతినిధులకు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. ఏమి రెడ్డి చంద్రఓబులరెడ్డి స్వగ్రామం దువ్వూరు మండలంలోని కృష్ణం పల్లె గ్రామం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ కార్యకర్తగా పనిచేస్తూ మంచి గుర్తింపు పొందారు.

# లూర్దు మాత తిరుణాళ్ళ పతాకావిష్కరణ

**(మొదటి పేజీ తరువాయి)**ఈమెను లూర్దు మాత అని కొలుస్తారని చెప్పారు జరగబోవు ఈ ఉత్సవాల్లో ప్రజలు, విశ్వాసులు పాల్గొని తల్లి దీవెనలు పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో సెయింట్ మేరీ స్ కెథడ్రల్ చర్చి ఫాదర్ బిరుసు రాజా, సహాయ గురువు అరుణ్ కుమార్,ఎంపి ఎస్ ఎస్ ఎస్ డైరెక్టర్ ఫాదర్ టి బాలరాజు, సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్ డిజీఎం ఫాదర్ సుధాకర్,ఫాదర్ సల్లా మనోహర్, మహిళలు, గ్రామ పెద్దలు తదితరు లు పాల్గొన్నారు.

# రూ.25 లక్షలకు పెంపు

**(మొదటి పేజీ తరువాయి)**ఉచితంగా లభిస్తుంది. ఎవరికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా సరే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అండగా నిలుస్తుంది" అని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు,వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ,పట్టణాధ్యక్షులు కామశెట్టి బాబు, పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, గోన ప్రభాకర్ రెడ్డి,శౌరి రెడ్డి, ప్రజలు, వైసిపి నాయకులు, మహిళలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డీజిల్, ఆయిల్ ట్యాంకర్ ఫ్యాబ్రికేటర్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-ప్రారంభించిన సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న.**



**సిద్దవటం మేజర్ న్యూస్:** మండలంలోని సిద్దవటం -నేకనాపురం రహదారిలో ఏర్పాటు చేసిన డీజిల్, ఆయిల్ ట్యాంకర్ ఫ్యాబ్రికేటర్స్‌ను ట్యాంకర్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న తెలిపారు. మండలం లోని నేకనాపురం సమీపంలో శుక్రవారం రాయలసీమలో ఎక్కడా లేనివిధంగా డీజిల్, ఆయిల్ ట్యాంకర్స్ కోసం బిస్మిల్లా ఫ్యాబ్రికేటర్స్ ను షరీఫ్ హుస్సేన్ నెలకొల్పారు. ఈ మేరకు బిస్మిల్లా ఫ్యాబ్రికేటర్స్ ను సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, పెద్దపల్లి సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎం ఏర్పాటు చేయండి



**తొండూరు మేజర్ న్యూస్:** తొండూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు మేనేజర్ రాజశేఖర్ రెడ్డికి ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ కి వినతి పత్రాన్ని డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొండూరు గ్రామం మండలం యందు ఏటీఎం లేదని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పులివెందుల నియోజకవర్గంలోని కొన్ని మండలాలకు ఏటీఎంలు ఏర్పాటుచేశారని తొండూరులో కూడా ఏర్పాటు చేయాలని అంతేగాక సుదూర ప్రాంతాల నుండి వచ్చేవారు తొండూరు మండల హెడ్ క్వార్టర్ నందు ఏటీఎం లేదా అని అక్కడున్న ప్రజలను అడుగుతున్నారని వారు మా దృష్టికి తీసుకురావడంతో మేనేజర్‌ని కలిసి ఏటీఎం ఏర్పాటుచేయాలని కోరడమైనదని వారు స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు ఎక్స్ వార్డు మెంబర్ పొద్దుటూరు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యాలయంలో తనిఖీ



**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు నియోజకవర్గంలోని బ్రహ్మం గారి మఠం లోని బాలుర వసతి గృహాన్ని అలాగే మండల విద్యాశాఖ కార్యాలయాన్ని బ్రహ్మం గారిమఠంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం రాష్ట్ర సభ్యులు డా. తవ్వా వెంకటయ్య తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. తెలుగు భాషను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. మండలం లోని అన్ని పాఠశాలల్లో హాజరు పట్టికలు, ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే రాసేలా ప్రధాన ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయమని మండలం విద్యాశాఖ అధికారికి చెప్పారు.

# అన్నదానమునకు బియ్యం అందించిన జనసేన నాయకులు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** పాత దువ్వూరులోని శ్రీఅజరత్ సయ్యద్ ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. శుక్రవారం పాత దువ్వూరు లోని శ్రీ హజరత్ సయ్యద్ మక్కేషా వల్లి (ఘోరీ స్వామి)గారి 557వ ఉరుసు సందర్భంగా అన్నదానం నకు 5 బస్తాలు బియ్యం అందజేసిన మైదుకూరు నియోజక వర్గం జనసేన నాయకులు పాశం లక్ష్మీ నరసయ్య, ఈ సందర్భంగా లక్ష్మి నరసయ్య మాట్లాడుతూ అన్నికులాల వారు మతాలవారు ఐక్యంగా ఉండాలని ,మైనారిటీ మరియు బీసీలకు యెప్పుడు తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన దువ్వూరు నాయకులు అంద్రోతు రామచంద్రుడు, సంజివ రాయుడు, కొండయ్య షరీఫ్, జబ్బార్, దస్తగిరి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ సారధికి సహకరించండి : మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా నవరత్నాల పథకాల ద్వారా అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న సంక్షేమ సారధి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని తన పథకాల ద్వారా మంచి జరిగితేనే ఆశీర్వదించాలంటూ ముఖ్యమంత్రి నినాదానికి అండగా నిలవాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సచివాలయం పరిధిలోని వెలమవారిపల్లి గ్రామంలో వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, ల ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గడపగడప కార్యక్రమంలో ప్రజలతో ముఖాముఖిగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా అర్హులైన అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఇంటింటా ప్రచారంలో పేర్కొంటూ అర్హత కలిగి ఉండి సంక్షేమ పథకాలు పొందేందుకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ జివి రమణారెడ్డి, వైస్ ఛైర్మన్



హాఫీజ్ ,జెసిఎస్ కన్వీనర్లు పార్నపల్లి కిషోర్ , చంద్రమౌళి,కౌన్సిలర్లు కోడి రమణ, పురుషోత్తం డేనియల్, రంగనాయకులు సిద్దయ్య,విజయ్ నాయుడు, రమేష్ నాయుడు, వైఎస్ఆర్సిపి నాయకులు రమేష్ నాయుడు , శేఖర్ నాయుడు , కో ఆప్షన్ చంద్రమౌళి, జయప్రకాష్, రవి ఇతర వైకాపా నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో పలు కుటుంబాలు చేరిక

**దువ్వూరు, మేజర్ న్యూస్:** దువ్వూరు మండలం దువ్వూరు ఎస్సీ కాలనీ చెందిన జెష్టాది ఆశీర్వాదం ( పి హెచ్ సి హాస్పిటల్స్ మాజీ డైరెక్టర్) జేష్ఠాది దానం మాజీ ఎంపీటీసీ, దేశాది ప్రశాంత్ ,పందిటి సుబ్బరాయుడు ,తప్పేట ఇస్మాయిల్, ఎద్దుల దేవసమ్మోహన్ , పల్లె విజయ్, జ్యేష్టాది విజయకుమార్, కోవటం కిషోర్, సిరివెళ్ల ప్రతాప్, జ్యేష్టాది ప్రతాప్ మరియు వారి అనుచరవర్గం శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొర్రెడ్డి వెంకటరమణారెడ్డి, పాపినేనిరాంబాబు,కారపురెడ్డి సంజీవరెడ్డి, తాహర్ హుస్సేన్,అందే శ్రీనువాసులు, పొలిమేర రవీంద్రారెడ్డి, శెట్టినాగరాజు యాదవ్, హుస్సేన్నా, ,మండల నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే ఏపీకి ప్రత్యేక హోదా

**- కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ వెల్లడి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రత్యేక హోదాతోనే ఆంధ్రప్రదేశ్ అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తుందని మదనపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. ఏపీకి వెంటనే ప్రత్యేక హోదా ప్రకటించాలంటూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు దేశ రాజధాని ఢిల్లీలోని ఆంధ్ర భవన్ నందు ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు అన్నమయ్య జిల్లా,మదనపల్లి నుండి ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లి వై.ఎస్.షర్మిలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ అప్పట్లో పార్లమెంటు సాక్షిగా ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామంటూ బిజెపి పెద్దలు హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికి పది సంవత్సరాలు కావొస్తున్నప్పటికీ ప్రత్యేక హోదా ఉసెత్తలేదన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి భాజపాతో కుమ్మక్కై ప్రత్యేక హోదాపై నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. ప్రత్యేక హోదా విషయంలో ఏపీకి మోసంచేసిన బిజెపి,వైసీపీలకు ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీకి ప్రత్యేక హోదా ప్రతిపత్తి కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# దళితులకు కేటాయించిన భూమిలో ప్రభుత్వ భవన నిర్మాణాలా..!

**- ఎస్సీ కమీషన్ ఆదేశాలను దిక్కరిస్తూ మున్సిపాలిటీ వారికి భూమి అప్పగింత**

**- మాలమహానాడు ద్వారా స్టేట్ ఎస్సీ సెల్ కమిషన్ కలసిన బాధితురాలు వెంకటమ్మ**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణం కోసం దళిత కుటుంబానికి చెందిన భూమిపై రెవెన్యూ,మున్సిపల్ అధికారులు కన్నేయడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. వివరాల్లోకి వెళితే మదనపల్లె మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణం కోసం 235/3లో ఒక ఎకరా 70 సెంట్ల స్థలాన్ని కేటాయిస్తూ రెవెన్యూ అధికారులు మున్సిపాలిటీ వారికి అప్పగించారు. మున్సిపాలిటీ వారి తీరుపై రామాపురం వెంకటమ్మ మాలమహానాడు నాయకులతో కలిసి విజయవాడలోని ఎస్సీ కమిషన్ కార్యాలయంలో పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామాపురం వెంకటమ్మ తనకు జరుగుతున్న అన్యాయాన్ని వెల్లడించారు. రామాపురం నరసింహులు నరసింహులుకు 1981 సంవత్సరంలో సర్వే నంబర్ 235/3లో 2ఎకరాల 5 సెంట్ల భూమిని వ్యవసాయం కోసం ఇచ్చారు. భర్త మరణానంతరం రామాపురం వెంకటమ్మ 2021 లో తన పేరుమీద మార్చుకున్నారు. అనంతరం తన కుమార్తెలకు సదరు భూమిని బహుమతి కింద రిజిస్టర్ చేయించారు. అయితే సదరు భూమిలో మదనపల్లె మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణం చేపట్టాలని ప్రయత్నాలు చేయడం తీవ్ర విమర్శలకు దారితోస్తోంది. సదరు భూమికి సర్వహక్కులు కలిగి వున్నామని వెంకటమ్మ,తన కుమార్తెలతో కలిసి



అధికారులను ఆశ్రయించారు. సదరు 235 సర్వే నంబర్ 3వ లెటర్ డికెటిలో లేదని స్పష్టం చేసినా అధికారులు పట్టువదలక మున్సి పాలిటీకి అప్పగించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ కమిషన్ వారు తహసీల్దారు, ఆర్డీఓలకు నోటీసులు జారీ చేశారు. అయినా రెవెన్యూ అధికారులు మున్సిపాలిటీకి అప్పగించడంపై పట్టు వదలక వెంకటమ్మ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. ఎస్సీ కమిషన్ వారు వెంకటమ్మకు న్యాయం చేయాలని,దళిత మహిళలను ఇబ్బందులకు గురి చేసిన వారిపై చర్యలు తీసుకుని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ,ఎస్టీ చట్టం ధిక్కరించి దళితుల భూమి ప్రభుత్వ కార్యాలయాలకు మళ్ళీ ఇచ్చిన వారిపై ఎస్సీ,ఎస్టీ యాక్ట్ కేస్ పెట్టాల్సిందిగా రామాపురం వెంకటమ్మ ఎస్సీ కమిషన్ కోరింది. అయితే ఈ విషయంలో మున్సిపాలిటీ అధికారులను,మున్సిపల్ పాలక పక్షాన్ని ఓ రెవెన్యూ అధికారి తప్పుదోవ పట్టిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సూర్య
www.suryaa.com
శనివారం
3 ఫిబ్రవరి 2024



## భద్రత ప్రమాణాలు పాటించడం వలన ప్రమాదాలు అరికట్టవచ్చు

### - మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:**భద్రత ప్రమాణాలు ప్రభుత్వ నిబంధనలు పాటించడం వలన ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చునని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 35వ జాతీయ రహదారి మహోత్సవాల్లో భాగంగా పులివెందుల కోర్టు సర్కిల్ నుండి పూలంగళ్ళ వరకు పోలీస్ సిబ్బంది మరియు బైక్ రైడర్స్‌తో ఈర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ బైక్ ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ వాహనాలు నడుపు సమయాలలో మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి డ్రైవింగ్ చేయవలెనని, త్రిబుల్ రైడింగ్ పరిమితికి మించి వాహనాలు నడుపుట వలన ప్రమాదాలు సంభవించే అవకాశాలు తావు ఇవ్వకుండా తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఉండడం వలన ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చునని ఈ సందర్భంగా ప్రజలకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ బి వి ప్రసాద్, అర్బన్ ఇన్స్పెక్టర్ హుస్సేన్, సీఐఎస్ రామకృష్ణ, ఆర్టీసీ డిఎం శ్రీకాంత్ మరియు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారెడ్డిపల్లిలో టిడిపి ఇంటింట ప్రచారం

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోశన్న మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటిం టి ప్రచారాన్ని చేపట్టారు.



ఈసందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో శాంతి సమాధానాలతో ప్రశాంతంగా ఉండేదని ప్రస్తుతం వైసీపీ వారి అరాచకాలు ఎక్కువైపోయాయని, తిరిగి అందరం శాంతిగా ఉండాలంటే రాబోయే 2024 ఎన్నికల్లో చంద్రబాబుకు సైకిల్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, సలహాదారుడు నాగేశ్వరరావు, చెన్నారెడ్డిపల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షులు, ముత్తుముల చంద్రశేఖర్ రెడ్డి, కొండా లక్ష్మారెడ్డి, ముత్తుముల, సూర్యనారాయణ రెడ్డి, జార్జి, ప్రభాకర్, శేఖర్ రెడ్డి, కలసపాడు గ్రామ కమిటీ, ఇంచార్జి నాగేంద్ర, నారాయణ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సత్యం, రవి, పాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ అధ్వర్యంలో ప్రపంచ చిత్తడి నేలల ర్యాలీ

**సిద్దవటం మేజర్ న్యూస్:** విద్యార్థులకు చిత్తడి నేలల ప్రాముఖ్యతపై అవగాహన అవసరమని బద్వేలు ఆర్డీఓ ఆకుల వెంకట రమణ అన్నారు. మండలకేంద్రమైన సిద్దవటం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా సిద్దవటం రేంజర్ కళావతి అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రపంచ చిత్తడి నేలలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం వారిని మద్దూరు బీటు నందు ఉన్న చిత్తడి నేల ప్రదేశం బట్టగనప కుంట ప్రదేశానికి తీసుకు వెళ్ళారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా విచ్చేసిన బద్వేల్ ఆర్డీఓ ఆకుల వెంకటరమణ విద్యార్థులకు చిత్తడి నేలల ప్రాముఖ్యత, పర్యావరణంలో వాటి అవసరాన్ని గురించి వివరించారు. రేంజర్ కళావతి మాట్లాడుతూ జీవ వైవిధ్యంలో చిత్తడి నేలల పాత్రను విద్యార్థులకు వివరించారు. తరువాత అక్కడి రహదారి చుట్టు పక్కల ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాల్ని సేకరించి కాల్చివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, కొండూరు సెక్షన్ అధికారి సురేష్, సప్తగిరి పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు మునెయ్య, లక్ష్మి రెడ్డి, సిద్దవటం అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## వైయస్సార్ ఆసరా పొదుపు సంఘాలకు భరోసా చెక్కులు పంపిణీ

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ ఆసరా 4వ విడత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి,బద్వేల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సుధా, రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఆదిత్య రెడ్డి వెలుగు ఏపీఎం సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పొదుపు మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. రానున్న ఎన్నికల్లో మహిళలు అందరు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి అండగానిలిచి మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గురువిరెడ్డి, ఎంపీపీ నిర్మలా నారాయణ, మాజీ ఎంపీపీ రాజుపాలెం సర్పంచ్ రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ సుదర్శన్ కలసపాడు మండల జేఏసి కన్వీనర్ చిత్తా రాజశేఖర్ రెడ్డి సింగిల్ విండో అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి పులివీరారెడ్డి గురయ్య, సగిలి రమేష్ డిసి యువసేన అధ్యక్షులు చాపాటి సాయి నారాయణ రెడ్డి, మండలంలో అన్ని గ్రామ పంచాయతీ ఎంపీటీసీలు, సర్పంచులు, వెలుగు సీసీలు శ్రీనివాసులు రెడ్డి నాయుడు మేరమ్మ వెలుగు సిబ్బందితో పాటు సచివాలయం కన్వీనర్లు, ప్రభుత్వ అధికారులు, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పొద్దుపు సంఘాలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అరాచక వైసిపి పాలనకు చరగీతం పాడుదాం

### - టిడిపి సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారనాథరెడ్డి

**రామాపురం, మేజర్ న్యూస్:** అరాచక వైసిపి పాలనకు చరమగీతం పాడుదామని టిడిపి సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాద రెడ్డి అన్నారు. మండలంలోని గువ్వలచెరువు. కసిడిగారిపల్లి గ్రామాల్లో ఇంటింటికి పర్యటించారు. గువ్వల చెరువు మరియు కసిరెడ్డిగారిపల్లె గ్రామాలలో నెలకొన్న ఉన్న సమస్యలను గ్రామప్రజలను అడిగి తెలుసుకున్నారు, గ్రామ వ్యవస్థలను ప్రస్తుత గవర్నమెంట్ పూర్తిగా నిర్వీర్యం చేసిందనీఅన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ ఆధికారంలోకి వస్తుందనీ విజనరీ నేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వుతానే గ్రామాలలో నెలకొన్న ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు,అనంతరం గువ్వలచెరువు ఎంపీటీసీ షేక్ మౌల తండ్రి కొద్దిపాటి అనారోగ్యంతో బాధపడుతూ కడప పట్టణంలోని ప్రవేట్ హాస్పటల్ లో చికిత్స తీసుకోని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మహమ్మద్ అలీ నీ గువ్వల చెరువు పర్యటనలో ఆయన పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు,అనంతరం కసిరెడ్డిగారిపల్లె గ్రామానికి చెందిన దర్గయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి



శస్త్రచికిత్స అనంతరం ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలీ మరియు దర్గయ్యలు ఆ భగవంతుని ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనతోపాటు గువ్వల చెరువు ఎంపిటిసి మౌలా రేఖం ఆంజనేయులు,రాజ శేఖర్,శివయ్య, ఉమామహేశ్వర, రమణ, లోకేష్, రాజు,కంచం సుబ్బారెడ్డి, నాగ బసయ్య టిడిపి పార్టీ నాయుకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకి సహకరిస్తున్న తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**నియోజకవర్గ పరిధిలో ఎక్కడఅనుమతులు లేని ఇసుక అక్రమ రవాణాకి సహకరిస్తున్న జమ్మలమడుగు తహసీల్దార్‌ని సస్పెండ్ చేయాలి. అని బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు అన్నారు. శుక్రవారం అధికారం అడ్డంపెట్టుకొని వైస్సార్సీపీ నాయకులు రెవిన్యూ అధికారులతో కుమ్మకై ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్న జమ్మలమడుగు తహసీల్దార్ వేణు గోపాల్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని బిజెపి యస్సి మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్నానది పరివాహాక గ్రామాలైన గొరిగనూరు, ధర్మాపురం, దానవులపాడు, కన్నెలూరు, గూడూమాస్తాన్ వలీ దర్గా గూడెంచెరువు తదితర గ్రామాల నుండి ర ఇష్టాను సారంగా ఇసుక తవ్వి అమ్ముకుంటున్నారని దీని వలన వేసవిలో పరివాహక గ్రామాల్లో త్రాగునీటికి ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని తక్షణమే ఇసుక అక్రమ రవాణా ను అడ్డుకోవాలని ఇసుకాసూరులకు సహకరిస్తున్న జమ్మలమడుగు తహసీల్దార్ వేణు గోపాల్ ని తక్షణమే సస్పెండ్ చేసి ఆయన పై కేసు నమోదు చేయాలని జమ్మలమడుగు ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగస్వరం యువరాజు, షేక్ షరీఫ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** స్థానిక మునిసిపాలిటీ – రెండవ వార్డు భాకరాపేట పరిసర ప్రాంతాలలోలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు టిడిపి ఇంచార్జి .జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో, కోగటం గండ్లూరి శేఖర్ రెడ్డి, వినోద్ కుమార్, పట్టణ అధ్యక్షుడు జేబీవుల్లా, రాజుపాలెం మండల కన్వీనర్ ధని రెడ్డి విశ్వనాథరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, 5వార్డు బొమ్మిరెడ్డి ప్రసాద్,పోలు సురేంద్ర, బూసా నాగేష్, ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, పర్లపాడు చంద్ర పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ,28 వార్డ్ లక్ష్మి దేవి,36 వార్డ్ కృష్ణ వేణి, టిఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, బండారు గురప్ప,ద్వారక నగర్ కిట్టు అంగడి శ్రీనివాసులు రెడ్డి, గంగా సుధాకర్ యాదవ్,41 వార్డ్ శూలం శివప్రసాద్, పెన్నా నగర్ మజీద్, 33 వార్డ్ రూలర్ మండల ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి, బాబు సున్న,ఈశ్వర్ రెడ్డి నగర్ బాలు,అమృత నగర్ పాల సుబ్బరాయుడు బాబా ఫక్రుద్దీన్ ,సుందరయ్య కాలనీ రాయపాటి దేవదాసు,చౌటపల్లి శివ నర్సింహులు,33 వార్డ్ ఉస్మాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్లకు ఘనంగా వీడ్కోలు..



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు తహసిల్దార్ శ్రీనివాసులు ఎన్నికల నిబంధనలో భాగంగా కడప జిల్లా కొండాపూర్కు బదిలీపై వెళ్లడంతో రెవెన్యూ సిబ్బంది ఘనంగా వీడ్కోలు సమా వేశం ఏర్పాటు చేసి ఆయనకు పూలమాల వేసి సాలువతో సన్మానించి అనంతరం విందు భోజనాలు ఏర్పాటు చేసి రెవెన్యూ సిబ్బంది మండలంలోని పత్రికేయులు అందరూ కలిసి సంబంధిత భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది ఇచ్చిన సహకారం మరువరానిదని ప్రశంసించారు. కార్యక్రమంలో డిటి హరికుమార్ , ఆర్ ఐ వీరాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ చంద్ర, మండల సర్వేర్ సామల, రి సర్వే డీటీ లక్ష్మి, విఆర్వోలు రాజన్న,గంగాధర్, రత్నమ్మ, ప్రభావతి, వీఆర్ఏలు మహేంద్ర, మండల సర్వేర్లు నాగేందర్ రెడ్డి, ప్రసాద్, ఫిరోజ్, బావ జాన్, మండల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.తంబళ్లపల్లె తహసిల్దార్లు శ్రీనివాసులకు కార్యాలయ సిబ్బంది ఇచ్చిన సహకారం మరువరానిదని ప్రశంసించారు. శుక్రవారం తాసిల్దార్ శ్రీనివాసులు ఎన్నికల నిబంధనలో భాగంగా అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ను రెవిన్యూ సిబ్బంది ఆయనను దుశ్యాలవులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో దశాబ్దాలుగా పరిష్కారం కాని భూ సమస్యలను పరిష్కరించడంతోపాటు భూ రీ సర్వే నిర్వహణలో తనదైన పాత్ర పోషించినట్లు కొనియాడారు. జగనన్న లేవట్ల భూ పంపిణీ, పేద రైతుల అసైన్డ్ భూములు, డీకేటి భూములకు సంపూర్ణ హక్కు పట్టాల పంపిణీ, రైతుల పాస్ బుక్కుల పంపిణీతోపాటు రెవిన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ఆయన చొరవ అభినందనీయమన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కెవిన్, వీఆర్వో సంఘ అధ్యక్షుడు పూజారి వెంకటరమణ, మాధవరెడ్డి, రమణ, భరత్, శ్రీరాములు, మంజునాథ్, భద్రయ్య, వీఆర్ఏలు, అధికారులు పాల్గొన్నారు.



**ఘనంగా విడ్కోలు**

**– శాలువ, పూలమాలతో సత్కారం**

**వేంపల్లె మేజర్ న్యూస్:**తహసీల్దార్ ఎన్.చంద్రశేఖర్ రెడ్డికి వైకాపా ప్రజాప్రతినిధులు, సిబ్బంది, మాజీ నేతలు ఘనంగా విడ్కోలు పలికారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న తహసీల్దార్ కు శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఇక్కడ నాలుగేళ్లు పనిచేసిన ఆయన చిత్తూరు జిల్లా నగరికి బదిలీ అయ్యారు. కర్నూలు జిల్లా దేవరకొండ నుంచి వెంకటేష్ నాయక్ ఇక్కడికి తహసీల్దార్ గా రానున్నారు. విడ్కోలు పలికిన వారిలో ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, బాబాషరీఫ్, భారతి, హబిబుల్లా, రహంతుల్లా ఖాన్, కోఆప్షన్ అస్సానయ్య, వార్డు సభ్యుడు అంజీ, వైకాపానేతలు రాజగోపాల్‌రెడ్డి,కొత్తూరు రెడ్డయ్య, జయరాములు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వివేకానందుడు.. ఆదర్శణీయుడు

**– ఎస్ఎస్ఏ పీడీ డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి**




**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్వామివివేకానంద అందరికీ ఆదర్శణీయుడని సమగ్రశిక్ష అభియాన్ పథక ప్రాజెక్టు డ్కెరెక్టర్ డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక స్వామివివేకానంద హైస్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి ఓటమిని రేపటి విజయానికి నాందిగా విద్యార్థులు భావించి విజయం కోసం ప్రయత్నించాలన్నారు. జ్ఞానానికి, ఏకాగ్రతకు స్వామి వివేకానంద మారుపేరని, చదువుతో పాటు సంస్కారం, జ్ఞానం, లోకజ్ఞానం, ఆధ్యాత్మిక భక్తిభావాలు కలిగిండాలన్నారు. అలాగే సమాజ పురోగతికి భాగస్వామ్యం కావాలని కోరారు. దీంతో పాటు ఆటలు, పాటలు, మాటలలో నైపుణ్యం పెంపొందించు కోవాలన్నారు. సమాజాన్ని, సమాజంలో జరిగే సంఘటనలు, పేదరికం గురించి అవగాహన చేసుకుని తల్లిదండ్రులు పడే కష్టాలను గుర్తించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం నిర్దేశించుకుని ఆ దిశగా ప్రయత్నం చేసినప్పుడే సమాజంలో గౌరవం గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కడప రామకృష్ణ మిషన్ స్వామిజీ, ఎంఇఓలు సాదిక్, స్టాలిన్ ఐజాక్, పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 412 మంది వైద్య పరీక్షలు


పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు 2 సచివాలయం నందు "జగనన్న ఆరోగ్య సురక్ష 2" వైద్య శిబిరం, ఈ సందర్భంగా 412 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అందులో 26 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 25 మందికి కంటి అద్దాల కోసం రెఫర్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు డాక్టర్ పి. హేమలత ,డాక్టర్ హెచ్. సురేష్ బాబు , డా యం. నాగయ్య డాక్టర్ కె. శ్రీలలిత డిజిఓ, దువ్వూరు ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి. చంద్రమౌళి, మండల సూపెరడెంట్ నాగేంద్ర బాబు,మరియు ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, సూపర్వైజర్ ,విజయకుమారి, శాంతకుమారి, సువర్ణ,సి హెచ్ ఓ లు, ఏఎన్ఎం ,ఆశలు మరియు.పీ.హెచ్ సి హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ...

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని శుక్రవారం భూ సంరక్షణ విభాగం అధికారి ఎస్ కృష్ణవేణి మరియు ఏవో లీలా కుమారి ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సహాయ వ్యవసాయ సంచాలకులు ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు. గ్రోమోర్ మరియు సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ దుకాణంలో విత్తనాలు, పురుగు మందుల ధరల పట్టిక ప్రదర్శించడం లేదని గమనించారు. రైతుకి రైతులకు ఇచ్చే ప్రతి ఎరువు ఖచ్చితమైన తూకం ఉండాలని, ఖరీఫ్‌లో రైతులు సాగు చేయబోయే పంటల విత్తనాలను నాణ్యమైన కంపెనీలను తీసుకుని మొలక శాతం పరిశీలించిన తరువాతే రైతులకు ఇవ్వాలని సూచించారు. రైతులకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దుకాణం యజమానులు పాల్గొన్నారు.



# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి



**పులివెందుల మేజర్ న్యూస్ :** మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను రూపొందించి అమలుపరుస్తున్నారని పొదుపు సంఘాల మహిళలు పేర్కొన్నారు. శుక్రవారంశ్రీ సీతారామ ఎస్–ఎల్ఎఫ్ ఉలిమెళ్ళ గ్రామంలో స్వయం సహాయక సంఘ మహిళలు వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత విధులను పొందడంతో కృతజ్ఞతా పూర్వకంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం మరియు కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్పి ఈశ్వరమ్మ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో ఇచ్చినటువంటి హామీ మేరకు విడతల వారీగా డ్వాక్రా రుణాల చెల్లింపుల్లో భాగంగా నాలుగో విడత మొత్తాలను ఆయా పొదుపు సంఘాల ఖాతాలలో జమ చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ పండుగ వాతావరణంలో క్షీరాభిషేకం నిర్వహించారు. కౌన్సిలర్ కౌన్సిలర్ పద్మావతి,వైకాపానాయకులు వేణుగోపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,శివనారాయణ రెడ్డి, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# పెద్దమండ్యం మండలంలో జయచంద్రరెడ్డి సుడిగాలి పర్యటన...

**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం మండలంలోని ఆర్ఎన్ తాండ పంచాయతీలో శుక్రవారం తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత దాసరిపల్లి జయచంద్రా రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ముందుగా లంబాడీలు ఎక్కువగా విశ్వసించే మారమ్మ దేవస్థానం నిర్మాణం చేపట్టేందుకు వేసిన పునాదులు ఉన్న ప్రాంతాన్ని సందర్శించి నిర్మాణ విషయాల గురించి గ్రామస్తులతో లంబాడి కుల పెద్దలు మహిళలతో మమేకమై వారి నుంచి గ్రామ సమస్యల గురించి చర్చించారు.అమ్మవారి గుడికి సంబంధించి నిర్మాణానికి ధనవంతు సహకారం అందిస్తానని గ్రామస్తుల హర్షధ్వనాల మధ్య జయ చంద్రారెడ్డి రెడ్డి మాట ఇచ్చారు. ఈ సందర్భంగా లంబాడి మహిళలు వారి సాంప్రదాయ పాటలతో గ్రామంలో గాన నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం పాపేపల్లి గ్రామపంచాయతీలో కుశవాతి నది తూర్పు తీరాన ఏకశిలా గుట్టపై మాడవ్య మహర్షి చే ప్రతిష్ఠా గావించినని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జయచంద్ర రెడ్డి తనఅనుచరులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ జననేన ,ప్రతి కార్యకర్త తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీ పార్టీ విజయ సాధించడానికి కృషి చేయాలని కోరారు. టీడీపీ విజయానికి కృషి చేయాలని, టీడీపీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోను ప్రజలుకు కార్యకర్తలు వివరించారు. అనంతరం తురకపల్లిలో పలువురు టీడీపీ కార్యకర్తలును కలిశారు.ఈ కార్యక్రమంలోటీడీపీ పార్టీ సీనియర్ నాయకులు చల్లపల్లి వేణుగోపాల్ రెడ్డి గల్లా నారాయణ హసీం సాబ్ ప్రభాకర్ రెడ్డి రామకృష్ణ రెడ్డి తోకల నరసింహులు మిరియాల లక్ష్మయ్య మిరియాల శంకర బేడపల్లి విజయ్ కుమార్ బోనాసి శివరామకృష్ణ డేరంగుల రామచంద్ర రాజశేఖర్ రాగుల్ రెడ్డి,యువ నాయకులు చల్లపల్లి పవన్ కుమార్ రెడ్డి, రమణ రాందాస్ నాయక్, హరి నాయక్ గోబ్రే నాయక్ జయ నాయక్ సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీ లక్ష్మి నరసింహస్వామి సేవలో జయచంద్ర రెడ్డి

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై భారం మోపిన జగన్ ప్రభుత్వం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, నంద్యాల కొండారెడ్డి బాబు ష్యూరిటీ బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 59 వ రోజుప్రొద్దుటూరుమండలపరిధిలోనిదొరసానిపల్లెగ్రామం నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిఫెస్టోని ఇంటింటా తిరిగి ప్రచారంచేస్తునమాజీఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, యువనాయకులు నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి పాల్గొన్నారు.

# రహదారి భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు

– మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ శివ లింగయ్య వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణే రహదారి భద్రతా వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని సూచిస్తూ రోడ్డు భద్రత వారోత్సవాల ద్విచక్ర వాహన ర్యాలీని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య ప్రారంభించారు. శుక్రవారంస్థానికమిషన్‌కాంపౌండ్‌నుండిబైక్‌ర్యాలీ ప్రారం భమైంది. ఈ సందర్భంగామోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ శివలింగయ్య మాట్లా డుతూ మదనపల్లెలో 35వజాతీయరహదారిభద్రతవారోత్సవాలలో భాగంగా వాహన వినియోగదారులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ప్రయాణికుడు రోడ్డు భద్రతను తప్పకుండాపాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,18 సంవత్సరాల నిండిన వారు లైసెన్స్ తీసుకొన్న తర్వాతనేవాహనాలునడపాలని, సెల్ఫోన్‌మాట్లాడుతూడ్రైవింగ్ చేయరాదని, లైసెన్స్‌లేకుండావాహనాలునడపటం నేరం,ప్రమాదకర మన్నారు. సీటు బెల్ట్‌పెట్టుకోవాలని,వాహన వినియోగదారులంతా తప్పనిసరిగా రోడ్డు నిబంధ నలు పాటించాలని చెప్పారు. 35వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల లోమదనపల్లెవన్‌టౌన్‌సీఐవలీబషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ద్విచక్ర వాహనాలు,కార్లతో పట్టణ ప్రధాన మార్గాల్లో ర్యాలీ కొనసాగింది.

## జాతీయ స్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీలలో రజత పతకం సాధించిన శ్రీ విద్యాధరి స్కూల్ విద్యార్థి



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** స్పీడ్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యం లో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ నగరంలో 2024 జనవరి నెల 28 ,29 తేదీలల్లో జరిగిన జాతీయ స్పీడ్ స్కేటింగ్ పోటీలలో పులివెందుల శ్రీ విద్యాధరి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి డి. కుమార స్వామి జాతీయ స్థాయిలో రెండవ స్థానం సాధించి రజతపతకంసిల్వర్‌మెడల్ సాధిం చాడు. ఈ అబ్బాయితండ్రిడి.రాఘవేంద్ర భారత సైన్యం లో సై నికునిగా పనిచేస్తున్నారు తల్లి డి. నాగ రాణి గృహిణి. జాతీయ స్థాయిలో సాధించిన ఈ ఘనవిజయం పట్ల పాఠశాల సి.ఈ.ఓ. శ్రీ డి. భానుప్రకాశ్, కరెస్పాం డంట్ పి. నాగరాజు, ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ మరియు ఉపాధ్యాయ బృందం తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కుమార స్వామిని అభినందించారు

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్‌లో బిజిముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల జాతీయసేవాపథకం1వయూనిట్‌తరపున దత్తత గ్రామమైన చిన్నకేశంపల్లెలో యూనిట్ సమన్వయకర్త డాక్టర్ . ఎమ్.దొరస్వామి నాయక్ గారి ఆధ్వర్యం లో స్పెషల్ క్యాంపులో భాగంగా రెండవ రోజు మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాకాంత్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మొక్కల పెంపకం ఆవశ్యకత అందరూ తెలుసుకోవాలని, పర్యావరణ పరిరక్షణ మనందరి కర్తవ్యమని, చెట్లు లేకపోతే భూమిపై జీవుల యొక్క ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని,పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, మానవాళి మనుగడకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ చెట్లే మనిషికి జీవనాధారమని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని తెలియజేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ మరియు గ్రామంలోనూ వాలంటీర్లు,ఉపాధ్యాయులు, అధ్యాపకులు,గ్రామ ప్రజలు విరివిగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాలతెలుగుఅధ్యాపకులుజి.శ్రీనివాసులు,సి. హెచ్. ఈశ్వరయ్య ,రత్నమయ్య, ఇతర అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.




# దేశఅభివృద్ధిలో ప్రధాని నరేంద్ర మోడీ పాత్ర అమోఘం

– రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు పిలుపు – మదనపల్లెలో భాజపా రాజంపేట పార్లమెంట్ కార్యాలయం ప్రారంభం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం సుభిక్షంగా మారిందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. మదనపల్లె పట్టణం సొసైటీ కాలనీలో బీజేపీ రాజంపేట పార్లమెంట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్రకార్యదర్శినాగోతు రమేష్ నాయుడు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,జిల్లా కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్, ఆకుల కృష్ణ మూర్తి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద గజపతి రాజు,అసెంబ్లీ కన్వీనర్ భగవాన్ నగర అధ్యక్షులు జర్మన్ రాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాలు మేరకు రాజంపేట పార్లమెంట్ పరిధిలో మదనపల్లి నందు ఎన్నికల పార్లమెంట్ కార్యాల యాన్ని ప్రారం బించడం జరిగిందన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల శంఖారావాన్ని రాష్ట్ర అధ్యక్షురాలు పూరిస్తూ ఒకే రోజు 25 పార్లమెంట్ నియోజక వర్గాల్లో కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. గత రెండు పర్యాయలు ఎలా అయితే కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రజా రంజక పాలన సాగించారో మూడవ సారి కూడా కేంద్రంతో పాటు రాష్ట్రం,రాజంపేట పార్లమెంటు లో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయ మన్నారు. అనంతరం నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ బిజెపి ఒకేసారి ఒకే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఎన్నికలు కార్యాల యాలు ప్రారంభించుకోవడం సంతో షంగా ఉందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలుఏరూపంలోవచ్చిన ఎదుర్కోవడానికిపార్టీశ్రేణులు,కార్యకర్తలు సన్నద్ధం అయ్యారని స్పష్టం చేశారు. అధికార పార్టీ చేస్తున్న దురాగతాలను ప్రజాక్షేత్రంలో ఎండ కట్టాలనిపిలుపు నిచ్చారు. కడప రాజంపేట పార్లమెంట్ పరిధిలో బిజెపి ఎలాంటి ప్రభావం చూపబోతోందో ఎన్నికలలో తేలనున్నద న్నారు. జిల్లా కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో పార్టీ కార్యాలయం పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండటంతోపాటు అన్ని కార్యక్రమాలు ఇక్కడ నుండే జరుగుతా యన్నారు. అందుకగాను అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఈకార్యక్ర మంలో రాజంపేట పార్లమెంట్ ఎస్టీ మోర్చా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్,ప్రధాన కార్యదర్శి రమేష్,అసెంబ్లీ కో కన్వీనర్ కె.మధు సూదన్, సోషియల్ మీడియా కన్వీనర్ కిరణ్ కుమార్ సీనియర్ పార్టీ నాయకులు జె.కృష్ణయ్య వర్మ,పూల నాగరాజు,భాస్కర్ రెడ్డి,డి. ఆర్. జగదీష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ



**పీలేరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా విభజన హామీల సాధనకై నేడు ఢిల్లీలో దీక్ష చేస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వై.యస్.షర్మిల రెడ్డి మద్దతుగా అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి వ్యతిరేకంగా పీలేరు అంబేద్కర్ కూడలి నందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ మాట్లా డుతూ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ కు ఐదు సంవత్సరాలు ప్రత్యేక హెూదా అలాగే వెనుకబడిన ప్రాంతమైనటువంటి ఉత్తరాంధ్ర మరియు రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించడం జరిగింది. ఆ సందర్భంలో మేము అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాలు కాదు పది సంవత్సరాల ప్రత్యేక హెూదా ఆంధ్రప్రదేశ్కి ఇస్తామని బిజెపి నాయకులు పార్లమెంట్ సాక్షిగా చెప్పడం జరిగింది. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతి వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా అనే అంశాన్ని ఉద్యమాల ద్వారా సజీవంగా ఉంచింది కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు. ప్రత్యేక హెూదాపై పోరాడడంలో ఆంధ్రప్రదేశ్ లోని అధికార పార్టీ వైయస్సార్సీపి మరియు విపక్ష పార్టీ టిడిపి రెండు కూడా విఫలమయ్యాయని ఎద్దేవచేశారు. వైయస్సార్సీపి అధికారంలోకి రాకముందు 25 మంది ఎంపీలు ఇవ్వండి ప్రత్యేక హెూదా నేను తెస్తానని ఆనాటి ప్రతిపక్ష నేత ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక హెూదా మాట ఇంతవరకు ఎత్తకుండా బిజెపిపై ఎటువంటి ఒత్తిడి తీసుకురావడం లేదు. కావున ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా కావాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా తో పాటు విభజన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాము లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి యూసఫ్,మండల అధ్యక్షులు శ్రీకాంత్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మద్యం బాటిళ్లు స్వాధీనం

**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు టౌన్ లోని పడమటి వీధికి చెందిన కశెట్టి ప్రసాద్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని సమాచారం రావడంతోసదరు వ్యక్తి నుంచి 19 బీరు బాటిల్లు,5 మద్యంసీసాలుస్వాధీనంచేసుకునిఅతనిని అదుపులోకి తీసుకున్నట్లు చెన్నూరు సీఐ పార్థసారథి తెలిపారు.

## దాదాపీర్,ఖాజాపీర్ సేవలు స్ఫూర్తిదాయకం

– వైసిపి నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సమాజ సేవలో కేజే కూరగాయల మండి నిర్వహకులు దాదాపీర్, ఖాజాపీర్ పాత్ర అమోఘమైందని వైసిపి నియోజక వర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ కితాబునిచ్చారు. శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం నిత్య అన్నదాన కార్యక్రమానికి కేజే కూరగాయల మండి యజమానులైన దాదాపీర్, ఖాజాపీర్ సోదరులు బొలెరో వాహనం ద్వారా కూరగాయలను పంపించారు. ఈ కార్యక్రమానికి వైసిపి నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్,మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, కౌన్సిలర్ వెంకట శివారెడ్డి,వైసీపీ నాయకులు సాయిశేఖర్ రెడ్డి,సలీం,బండి మనోహర్ తదితరులుహాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల నిత్య అన్నదాన కార్యక్రమానికి గత పది సంవత్సరాలుగా కూరగాయలను సరఫరా చేస్తున్న కేజే మండి యజమానుల సేవలు వెలకట్టలేనివన్నారు. వారిపై శ్రీవారి చల్లని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా కరోనా సమయంలో ఎంతోమంది నిరుపేదలకు కూరగాయలు, నిత్య వసరాలను అందజేశారని గుర్తు చేశారు. అనంతరం దాదాపీర్,ఖాజాపీర్ సోదరులు మాట్లాడుతూ తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి కులమతాలకు అతీతంగా భక్తులు తరలివస్తుంటారని,భక్తుల కోసం టీటీడీ నిత్య అన్నదాన కార్యక్రమంనిర్వహిస్తోందన్నారు. అన్నదాన కార్యక్రమానికి అవసరమైన కొన్ని రకాల కూరగా యలను తనవంతుసహకారంగాఅందజేస్తున్నా మన్నారు. ఈ బృహత్కర కార్యక్ర మంలో తాము భాగస్వాములు కావడం తమ అదృష్టమన్నారు. భవిష్యత్తులోను తిరుమల శ్రీవారికి నిత్య అన్నదాన కార్యక్రమానికి కూరగాయల సరఫరా కార్యక్రమం కొనసాగు తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిరాము, ఇమ్రోజ్ పీర్,ప్రసాద్, మస్తాన్, మంజు, కేజే మండి సిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

శనగ రైతులకు గిట్టుబాటు ధర కల్పించని ప్రభుత్వం – భూపేష్ రెడ్డి తల్లి సరస్వతి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోనిమైలవరం మండలం కమ్మవారిపల్లె, కంబాలదిన్నె గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ. నిర్వ హించారు శుక్రవారం ఈ సందర్భంగా సరస్వ తమ్మ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికా రంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి పేద మధ్య తరగతి వారిని నిరుద్యోగులను తీవ్ర ఇబ్బందిపాలు చేశారన్నారు. ఇంటి పన్ను, కరెంటు చార్జీలు, బస్సుచార్జీలు,పెంచారన్నారు. స్టీల్ ఫ్యాక్టరీ, కట్టకుండా నిరుద్యోగులకు మోసం చేశారన్నారు. శనగ రైతులకు కనీసం మద్దతు ధర 6500 ఇవ్వకుండా మోసం చేసారన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి 15000 ఇస్తార న్నారు. ఆడబిడ్డ నిధి ద్వారా 18 ఏళ్ల నుండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు ఇస్తారన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారన్నారు . మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబుని ముఖ్య మంత్రిగా నా కొడుకును ఎమ్మెల్యేగా గాలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండయ్య యాదవ్, పాపిరెడ్డి,సూర్య పెద్దిరాజు, రాణి, రాజ్యలక్ష్మి,రాధిక, సరస్వతి, రజిత,నాగేశ్వరమ్మ, గోపాల్ నాయుడు, రమేష్ నాయుడు, రవీంద్ర, వెంకటేష్ నాయుడు, కృష్ణ కుమార్, రవి, అశోక్, రాఘవ, కృష్ణారావు, రంగనాయకులు,జగదీష్ నాయుడు, రామ కృష్ణారెడ్డి, రంగస్వామి రెడ్డి,గురువిరెడ్డి, ఆచారి, చంద్రశేఖర్ నాయుడు, నారాయణస్వామి, శ్రీనాథ్ నాయుడు, నరసింహ, నారాయణరెడ్డి, జగన్మోహన్ రెడ్డి,బాలరాజు,దర్శన్, శ్రీనివాస నాయుడు, లక్ష్మణ్ నాయుడు, జెర్మియా, వెంకటేష్, కృష్ణయ్య, రాజశేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,రామస్వామిరెడ్డి,చంద్రమోహన్, హరీష్, మండలతెలుగుదేశం, నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో రహదారి భద్రతా మాసోత్సవాలు

– హాజరైన ట్రాఫిక్ సీఐ కృష్ణయ్య,ఎస్.ఐ.వెంకట సుబ్బయ్య



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మ చెరువు మిట్ట నందుగల వెలుగు ప్రత్యేక పాఠశాల నందు శుక్రవారం మదనపల్లె ట్రాఫిక్ సీఐ కృష్ణయ్య మరియు ఎస్.ఐ.వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో రహదారి భద్రతా మాసోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి మరియు ప్రిన్సిపాల్ లీనా కుమారి ట్రాఫిక్ సీఐ కృష్ణయ్యకి హెల్మెట్లు అందజేయడం జరిగినది. వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి ట్రాఫిక్ సీఐ కృష్ణయ్య ఎస్.ఐ.వెంకట సుబ్బయ్యను వెలుగు సంస్థకు ఆహ్వానించారు. వీరు వెలుగు సంస్థకు విచ్చేయగా చిన్నారులు మరియు వృద్ధులు సాదరంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పాఠశాల విద్యా బోధనలు, తరగతి గదులను వీక్షించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులను ప్రేమతో పలకరించి వారి యోగక్షేమా లను అడిగి తెలుసుకు న్నారు. తరువాత వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి దివ్యాంగులకు ఉచిత విద్యను,వృద్ధులకు ఆవాసాన్ని,వైద్యాన్ని అందిస్తూ వారి జీవితాలలో వెలుగును నింపుతున్నందుకు అభినందించారు. అనంతరం ఉదయమోహన్ రెడ్డి,వెలుగు సిబ్బంది అందరూ కలసి ట్రాఫిక్ సీఐ కృష్ణయ్య, ఎస్.ఐ. వెంకట సుబ్బయ్య,భాస్కర్ రెడ్డిని శాలువాతో సత్కరించి మొమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి,భార్గవ్ రెడ్డి,కృష్ణమూర్తి, సుబ్బారెడ్డి,ఉదయ మోహన్ రెడ్డి,భాగ్యలక్ష్మి,లీనా కుమారి,సిబ్బంది పాల్గొన్నారు.

# రాజంపేట పార్లమెంట్ జనసేన,టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా ముస్లింలకు ఇవ్వాలి

– ముస్లిం మైనార్టీ నాయకులు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** శుక్రవారం రాజంపేట లోనిఉస్మాన్ నగర్‌లో ముస్లింమైనార్టీనాయకులుసమావేశమై రాజంపేట పార్లమెంట్ జనసేన టిడిపి కూటమిని వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజంపేట పార్లమెంట్ టికెట్ పవన్ కళ్యాణ్ ముస్లిం సామాజిక వర్గానికి కేటాయిస్తారని చెప్పి సమాచారం ఉంది కావున ముస్లిం సామాజిక వర్గ ప్రజలు కు తెలియజేస్తూ. వారికి పవన్ కళ్యాణ్ నాయకత్వం గురి ంచి వివరంగా చెప్పడం జరిగింది వారు ఈ విష యం గురించి చాలా సంతోషపడి ఖచ్చితంగా మేము మద్దతు ఇస్తామని ఇవ్వడం జరిగింది. జనసేన టిడిపి ప్రభుత్వంలో మైనార్టీలకు మేలు జరుగుతుందని తెలియపరుస్తూ మద్దతు ఇవ్వవలసినదిగా కోరడమైనది అంతే కాకుండా రాయచోటి మదనపల్లి పీలేరు ప్రాంత లలో ముస్లిం సోదరులు ఎక్కువగా ఉన్నారని గత ఎన్నికల్లో లో పోటీ చేసిన జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ,రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముకరం చాంద్‌కి దాదాపు 50వేలు పై న ఓట్లు వచ్చాయని ఇప్పుడు తెలుగు దేశం పార్టీ తో పొత్తు ఉంది కాబట్టి ప్రస్తుతం ముస్లిం మైనర్టీ అభ్యర్థి కి ఇచ్చినట్టు అయితే అన్ని సామాజిక వర్గాల లను కలుపుకొని పోయి అఖండ మెజారిటీ తో ఉమ్మడి పార్లమెంట్‌అభ్యర్థిగెలుపుతథ్యంఅన్నారు ఈ కార్యక్ర మంలోరాజంపేటనియోజకవర్గ ముస్లిం సామాజిక వర్గమతపెద్దషేక్‌అరిఫ్‌ఖలీల్‌షేక్ ఖాజా మొహిద్దిన్,, జనసేన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సయ్యద్ ముక్రం చాన్, జనసేన యువ నాయకులు రాజంపేట టౌన్ ప్రెసిడెంట్ శంకర్ కాపు సంఘం జనసేననాయకులుఅబ్బి గారి గోపాల్ పాల్గొన్నారు

# ఓబులవారిపల్లె ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో ఓబులవారిపల్లె ఎంపిడిఓ కార్యాలయంలో వైయస్ఆర్ ఆసరా నాలుగు విడత కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు ఎక్కడ గౌరవింపబడునో అక్కడ వాళ్ల దేవతలు సంచరిస్తుంటారని, మహిళలకుఆర్థిక, సామాజిక, రాజకీయ తదితర రంగాలలో పెద్దపేట వేస్తున్నారని ఆయన అన్నారు.సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన ప్రజా సంకల్పయాత్రలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు స్వయం సహాయక సంఘాల ఉన్న మహిళ ఆర్థిక ఇబ్బందులను గుర్తించి, 2019 నాటికి అక్కా చెల్లెమ్మలకుఉన్న పొదుపుసంఘాల బ్యాంకు రుణాల మొత్తం సొంతం సొమ్మును నాలుగు దపాలుగా నేరుగా సంఘం పొదుపు ఖాతా ద్వారా అందిస్తారని తెలియజేసి,ప్రతిష్టాత్మకంగా నవరత్నాల్లో కూడా చేర్చారు. సి యం ఇచ్చిన హామీ మేరకు నాలుగు దపాలు పూర్తిచేసి హామీలను నెరవేర్చుటలో అత్యంత విశ్వసించదగ్గ వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. వైయస్సార్ ఆసరా పథకం ద్వారా సుమారు 79 లక్షల మందికి రూ.6వేల400 కోట్లను అందించారన్నారు. ఓబులవారిపల్లి మండలం లోని 765 స్వయం సహాయక సంఘాలకు సుమారు రూ.32కోట్ల రూపాయల వైయస్సార్ ఆసరా నిధులు మంజూరయన్నారు. దుష్ట చదృష్టంతో కౌరవులంతా కలిసి అర్జునుడు లాంటి జగన్మోహన్ రెడ్డి మీద ఎన్నికల సమరం చేస్తున్నాయని, ఎన్నికల సమరానికి మీరంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పెద్దలు గతంలో రాష్ట్రాన్ని విభజించి రాష్ట్రానికి అన్యాయం చేసి, ప్రస్తుతం వైఎస్సార్ కుటుంబాన్ని చేలుస్తూ ద్రోహం చేస్తున్నా యన్నారు. మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న వైఎస్ జగనన్న ప్రభు త్వానికి మీ అండదండలు, ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలోఏపీటూరిజండైరెక్టర్‌సాయి కిషోర్ రెడ్డి, ఎంపిపిచీర్లనాగమ్మ,జిల్లాటూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు,ఈఓపిఆర్డి రామ్మోహన్రావు, ఏపీఎం ఆర్ముగం,సర్పంచులు రఫీ, పాపిరెడ్డి, డ్వాక్రా ఏరియాకోఆర్డినేటర్‌నిరంజన్,తదితరులు పాల్గొన్నారు.

# చిర్రాజు పల్లె గ్రామంలో భూపేష్ రెడ్డికి ఘన స్వాగతం



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండలంలోని చిర్రాజు పల్లె – దండుపల్లె గ్రామలలో శుక్రవారం"బాబు షూరిటీ –భవిష్యత్తు గ్యారంటీ ""కార్యక్రమాన్ని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు . ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 రూపాయలు అందిస్తారన్నారు. దీపం పతం కింద ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తారన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా,తననుఎమ్మెల్యేగాగెలిపించాలనికోరారు. ఎక్స్‌ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డి, మండల ఇంచార్జ్ జయరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి , యర్రగుంట్ల మండలం తెలుగుదేశం పార్టీ బాధ్యులు మోహన్ రెడ్డి చిర్రాజు పల్లె గ్రామపంచాయతీ నాయకులు మహేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, చిద్విలాస్ రెడ్డి, పుల్లయ్య, నాగేశ్వవర్ రెడ్డి,మహేష, వరపుత్రుడు, రమేష్, హరికుమార్, అనిల్ కుమార్‌రెడ్డి,పవన్‌కుమార్‌రెడ్డిమునిస్వామినాయుడు. సురేష్‌నాయుడు మహేష్‌రెడ్డిసుబ్బయ్యనాయుడు. భక్తాంజనేయులు. రామాంజ నేయులు. ఫకీర య్య. సురేష్,పెద్దయ్య. యర్రగుంట్లమండలంమున్సిపాలిటీకిచెందినతెలుగు దేశం జనసేననాయకులు,కార్యకర్తలు,దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# భారీ అక్రమ మద్యం స్వాధీనం

– చట్టపరమైన చర్యలు తప్పవు – సీఐ చాంద్ బాషా




**వేంపల్లె మేజర్‌న్యూస్:** మండలంలోని తాళ్లపల్లె గ్రామంలో భారీ అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు వేంపల్లె సీఐ చాంద్ బాషా వెల్లడించారు. శుక్రవారం రాబడిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి అక్రమ మద్యంపై దాడులు నిర్వహించారు. పోలీసుల వివరాల ప్రకారం తాళ్లపల్లె గ్రామానికి చెందిన పగిడిపల్లి బాబావల్లి ఆ గ్రామంలో చికెన్ అంగడి నిర్వహిస్తున్నాడు. అయితే ఈ క్రమంలో అధిక డబ్బులు సంపాదించేందుకు అక్రమంగా మద్యం బాటిళ్లను అధిక ధరలకు విక్రయించేవాడు. వేంపల్లె పట్టణంలోనీ ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి ప్రతి దఫాకు రెండు, మూడు బాటిళ్ల చొప్పున ఎమ్మార్పీ ధరకు కొనుగోలు చేసి, అదనంగా రూ.30–50 లకు చుట్టు ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు. దీంతో రాబడిన సమాచారం మేరకు తనిఖీ చేయగా అతని వద్ద 126 మద్యం బాటిళ్లు పట్టుబడినట్లు వివరించారు. అనంతరం అరెస్టు చేసి, కోర్టుకు హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు. సిఐ చాంద్ బాషా మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ నాయక్, ఏఎస్సై శ్రీనివాసమూర్తి, హెడ్ కానిస్టేబుల్ అయ్యవారురెడ్డి, ఆంజనేయులు, కానిస్టేబుళ్లు కిరణ్, వీరన్న పాల్గొన్నారు.

# సిద్దవటం ఎంపిడిఓగా ఉమా మహేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం ఎంపిడిఓగా ఉమా మహేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సిద్దవటంఎంపిడిఓగా పనిచేస్తున్న జవహర్ బాబుకర్నూలుజిల్లాకుబదిలీ అయ్యా రు. ఈ మేరకు ఆయన స్థానంలో ఉమ్మడి కర్నూలు ఉయ్యాలవాడఎంపిడిఓగా పనిచేస్తున్న ఉమా మహేశ్వరరావు ను జిల్లా కలెక్టర్ నియమిస్తూ ఆదేశాలుజారీచెయ్యడంతో శుక్రవారం ఆయన సిద్దవటం ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు.

## తహసీల్దార్ అలీఖాన్‌ను ఘనంగా సన్మానించిన రెవెన్యూ సిబ్బంది



**చెన్నూరు మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల బదిలీలో భాగంగా చెన్నూరు తహసీల్దార్ అలీఖాన్ తిరుపతికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది అంతా శుక్రవారం రెవిన్యూ కార్యాలయంలో సన్మాన సభను నిర్వహించి తహసీల్దార్ అలీఖాన్ ను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిబ్బందికి అయనతో పనిచేసిన ఉన్న జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం తహసీల్దార్ అలీఖాన్ మాట్లాడుతూ చెన్నూరు మండల ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టమన్నారు. నాకు విధి నిర్వహణలో అన్ని విధాలుగా సహకరించిన రెవిన్యూ కార్యాలయ సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అధికారులకు బదిలీలు సర్వసాధారణమని అయితే చెన్నూరు మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది సహ కారం ఎప్పటికి గుర్తుంటుందన్నారు. అందరి సహకారంతోనే నా బాధ్యతలు సక్రమంగా నిర్వహించన్ననారు. రెవిన్యూ సిబ్బందిపాల్గొన్నారు.

## శివ స్కందారెడ్డిని ఆశీర్వదించిన సాయినాథ్ శర్మ..



**కమలాపురం మేజర్ న్యూస్ :** కమలాపురం మండలం కొండాయపల్లి గ్రామానికి చెందిన సాయినాధ శర్మ అనుచరుడు గుండం వెంకటేశ్వర్ రెడ్డి కుమారుడు శివ స్కందారెడ్డి జన్మదినంను రామాపురం పుణ్యక్షేత్రంలోని నిత్య కళ్యాణ మూర్తుల నిలయంలో ఘనంగా నిర్వహించారుఈపుట్టినరోజు కార్యక్ర మానికి కాశీభట్ల సాయినాధ శర్మ హాజరయ్యి శివ స్కందారెడ్డిని ఆశీర్వదించి ఆశీస్సులు అందజేశారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నోజరుపుకోవాలని ఆయన ఆకాక్షించారు..


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైమ్,
రామసముద్రం,
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## జూదరులు అరెస్ట్

వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ..

**వల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్లు వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ తెలిపారు, విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ వల్లూరు మండలం లో పేకాట ఆడుతున్నట్లు వచ్చినసమాచారంమేరకుపోలీస్‌సిబ్బందితోకలిసిమిట్టపల్లి గ్రామ శివారులలో పేకాట ఆడుతున్న 5 మందిని పట్టుకొని వారి వద్ద ఉన్న 4200రూనగదు స్వాధీనంచేసుకునివారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు, మండలంలో ఎవరైనాఅక్రమాలకుపాల్పడితేకఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు..



## కర్ణాటక మద్యం స్వాధీనం..

నిందితుడు అరెస్ట్..



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సెంట్రల్ స్కూల్ సమీపంలో బి .కొత్తకోట మండలం, తుమ్మలగుట్ట గ్రామం, మల్లూరు వాండ్లపల్లికిచెందినఉత్తన్నకుమారుడుఆకుల వెంకటరమణ (40) స్థానికులకు కర్ణాటకమద్యంవిక్రయిస్తున్నట్లుసమాచారంతోఎస్సై తిప్పేస్వామి తన సిబ్బందితోదాడిచేసిఅతనివద్ద18కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకొని నిందితుడిపైకేసునమోదుచేసినట్లుఎస్సైతెలిపారు. దాడిలోసిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పట్ల కఠినంగా వ్యవహరిస్తా

సమావేశంలో చిట్వేలినూతన ఎస్ఐ సుధాకర్ వెల్లడి



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేలు సబ్ ఇన్స్పెక్టర్గా సుధాకర్ కొత్తగా బాధ్యతలు తీసుకున్నారు .పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబోవుఎలక్షన్లలోస్వేచ్ఛగా శాంతియుతంగా జరగడానికి తను కృషి చేయడం జరుగుతుందని స్వేచ్ఛగా ప్రజలకు ఓట్లు వేసే అవకాశం కల్పించడమే తన ధర్మమనిఅందుకోసంతన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మండలంలో ఎక్కడైనా జూదం, అక్రమ మద్యమం అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన తెలియజేశారు ఎవరైనా తమకు సమాచారం ఇస్తే ఇలాంటి విష యాలు చాలా గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు తను ఇంతకుముందు మదనపల్లి తాలూకా స్టేషన్లో పని చేశాననిమండలంలోని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా మంచి వాతావరణం కలిగిం చేందుకు ప్రయత్నం చేస్తానని ఎలక్షన్స్ ను ఎలాంటి వాంఛనీయ సంఘ టనలు జరగకుండా శాంతియుత వాతావరణం లో జరిపించేందుకుమొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అవసరమైతే తనే ప్రత్యక్షంగా ప్రతి సమస్యను పరిష్కరించే దానికి పాల్గొంటాననితెలియజేశారు


సూర్య

**పాఠకులకు విజ్ఞప్తి**

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## ముమ్మరంగా ప్రతి ఇంటికి జనసేన - టిడిపి కార్యక్రమం

- ప్రజలతో మమేకమవుతున్న శ్రీరామ రామాంజనేయులు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతి ఇంటికి జనసేన టిడిపి కార్యక్రమం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో ముమ్మరంగా సాగుతోంది. జనసేన పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం జనసేన-తెలుగుదేశం ప్రచారంలో భాగంగా 51వ రోజైన శుక్రవారం బెంగళూరు బస్టాండు,పటేల్ రోడ్డు సర్కిల్ పరిసర ప్రాంతాల్లో కోలాహలంగా తెలుగుదేశం-జనసేన కార్యకర్తలు ప్రజల మధ్య ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీరామ రామాంజనేయులకు ప్రజలు పూల మాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఉమ్మడి అం శాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజ నేయులు, ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత,పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్ ల అధ్యక్షతన ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా శ్రీరామ రామాంజ నేయులు మాట్లాడుతూ ప్రచా రానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంద న్నారు. ఇదే ఉత్సాహంతో నియోజవర్గ వ్యాప్తంగా తిరిగి ప్రజలకు జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తామన్నారు. జనసేన టిడిపి ఉమ్మడి కూటమి గెలుపునకు కృషి చేస్తామని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో మదనపల్లి అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించే వారికే పట్టం కడితే నియోజక వర్గమే కాకుండా ఆంధ్ర రాష్ట్ర మొత్తం బాగుపడుతుంద న్నారు. ప్రజలు ఆలోచించి జనసేన టిడిపి ఉమ్మడి కూటమికి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దారం హరిప్రసాద్,శ్రీరామ హరిహరన్, వరుణ్ వర్మ,కోట వారి పల్లి ఉదయభాస్కర్,కోటకొండ చంద్రశేఖర్ ,ఆకుల శంకర ,గోపాల్,హర్ష ,ధరణి ,సోను,యాసిన్ చంద్రశేఖర్,పద్మావతి,పెద్దఎత్తున జనసేన తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం

రెండవ పట్టణ నూతన సీఐ యువరాజ్ వెల్లడి...



**మదనపల్లి మేజర్‌న్యూస్ :** అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని మదనపల్లి రెండవ పట్టణ నూతన సీఐగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన యువరాజ్ తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న సీఐ మురలీకృష్ణ అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయ హెడ్ క్వార్టర్ కు వెళ్లిన సంగతి పాఠకులకు విధితమే. ఆయన స్థానంలో నూతన సీఐగా యువరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పంపించిన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సీఐ విజ్ఞప్తిచేశారు. అలాగేఅసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు తనకు సమా చారం ఇస్తేఅలాంటికార్యకలాపాలనుఅరికట్టిప్రజలప్రభుత్వఆస్తులకు రక్షణ కల్పిస్తాననిహామీఇచ్చారు. నేరస్తులపట్లకఠినంగావ్యవహరిస్తానని హెచ్చరించారు

## బి.సి భవనానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి

### వినతిపత్రం సమర్పించిన బి.సి సంఘం నాయకులు





**బద్వేల్ మేజర్ న్యూస్ :** శుక్రవారం కడప జిల్లా కలెక్టరు వారికి జాతీయ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి,బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డి బాబు,వాల్మీకి బోయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. బేరీల శ్రీనివాసులు,బీసీ సంక్షేమ సంఘం కడప నగర అధ్యక్షుడు యూసుఫ్ బాష తదితరులు కలిసి జనాభాలో సుమారు 50 శాతంగా వున్న బీసీలు 139 వెనుకబడిన కులాల వారిని సమావేశముల ద్వార చైతన్యం చేసి ఐకమత్యపరచి అభివృద్ధి చేయుటకు బి.సి కమ్యూనిటీ భవన నిర్మాణమునకు బద్వేలు పట్టణంలో అనువైన ప్రభుత్వ స్థలం 2 ఎకరాలు కేటాయించుటకై యం.యల్.సి డి.సి గోవిం దరెడ్డి ,బద్వేలు యం.యల్.ఎ డా.సుధ యిచ్చిన రికమండేషన్ లెటర్లు బద్వేలు మున్సిపాలిటీ పాస్ చేసిన రెజల్యూషన్ కాపీలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడమైనది.కలెక్టరు సానుకూలంగా స్పందించి సంబంధితబద్వేలు ఆర్.డి.ఒకి, తహశీల్దారు వారికి ఆదేశాలు ఇస్తామన్నారు.

## పారిశ్రామిక వసతుల కల్పన కార్పోరేషన్ డైరెక్టర్‌గా తంబెలవేణు గోపాల్ రెడ్డీ



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం మందరం గ్రామా నికి చెందిన వైసీపీ రాష్ట్ర యువజన సంయుక్త కార్య దర్శి తంబెల వేణుగోపాల్ రెడ్డిని పారిశ్రామిక వసతుల కల్పన కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వ సీఐపీ కార్య దర్శి యువరాజ్ ఉత్తర్వు లిచ్చారు. వేణుగోపాల్ రెడ్డి మొదటి నుంచి వైసీపీలో కీలక నేతగా ఉన్నారు. గతంలో ఈయన మందరం పంచాయతీ ప్రెసిడెంటుగా పనిచేశారు.అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ అటు పార్టీ లోను ఇటు ప్రజలలోను మంచి గుర్తింపు పొందారు ఈ సందర్భంగా అయన సూర్య ప్రతినిధి తో మాట లాడుతూ పార్టీ తన మీద నమ్మకం తో ఈ పదవి ఇచ్చింది అన్నారు రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు తమ శాయ శక్తుల కృషి చేస్తాను అని అన్నారు ఈ సందర్భంగా ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డీ కి యం పి మిథున్ రెడ్డీ యం యల్ ఏ మల్లి కార్జున రెడ్డీకి జడ్ పి చైర్మన్ అమర్ నాథ్ రెడ్డీకి కృతజ్ఞతలు తెలియజేశారు

## ప్రజా దర్బార్ నిర్వహించిన కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం స్థానిక వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం నియోజకవర్గ మండలాల నుండి వచ్చిన ప్రజల సమస్యల్ని తెలుసుకొని వాటిని పరిష్కార మార్గంగా సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి న్యాయం చేసేటట్లుగా ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి,ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, మండలకన్వీనర్‌సుధాకర్ రాజు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అజాతశత్రువు అవినాష్ రెడ్డి

- జిల్లా అభివృద్ధిలో అవినాష్ రెడ్డి పాత్ర ప్రముఖమైనది
- ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో అవినాష్ రెడ్డి ముందుంటారు
- రాష్ట్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ పాపన్న రాయల్



**పులివెందుల మేజర్ న్యూస్ :** రాజకీయ రంగంలో అవినాష్ రెడ్డికి అజాతశత్రువుగా పేరు కలగని దశాబ్దం కాలం పాటు అభివృద్ధి చెందని ఉమ్మడి కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి హయాంలో అభివృద్ధి నలుగు దిశల వ్యాపించిందని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎంపీ అవినాష్ రెడ్డి ముందు వరుసలో ఉంటారని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి వ్యక్తిత్వము మరియు రాజకీయ పరిజ్ఞానం గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏం పాపన్న రాయల్ తన అభిప్రాయాలను పత్రికాపూర్వకంగా తెలియజేశారు. వాటిలో భాగంగా చిరుప్రాయం లోనే రాజకీయ రంగంలో అడుగుపెట్టిన అవినాష్ రెడ్డి కుటుంబ అండదండలతో అంచలంచెలుగా ఎదిగి రాజకీయ పరిణితి సాధించి వైయస్ కుటుంబ సభ్యుల లో ఒక ఆణిముత్యంగా కొనియాడ పడుతున్నారని కుల మతాలు అని తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను అవినాష్ రెడ్డి అక్కున చేర్చుకుని ఆదుకున్నారని రాజకీయ చతురతతో అవినాష్ రెడ్డి అనుకున్నది సాధించడంలో ఆయనకు ఆయనే సాటి అని అవినాష్ రెడ్డి చొరవతో అన్ని విధాల అభివృద్ధి చెందిన వారు అనేకమని, ప్రత్యర్థి రాజకీయ నాయకుల విమర్శలను తిప్పి కొట్టడంలో ఆయన ఎంతో ఘనత చెందారని, రాష్ట్ర విభజన సందర్భంగా సమైక్యాంధ్రప్రదేశ్ కావాలని కోరుతూ 2019 ఎన్నికలకు ముందు తన ఎంపీ పదవికి రాజీనామా కూడా చేసిన త్యాగశీలిగా ఆయన ప్రజలు కొనియాడ పడుతున్నారని, ముఖ్యంగా 2019లో కరోనా మహమ్మారి జడలు విప్పిన నేపథ్యంలో రైతులకు దగ్గరుండి సాయం అందించారని, లాక్ డౌన్ సందర్భంగా రవాణా సంస్థ పూర్తిగా నిలిచిపోయిన నేపథ్యంలో అలాంటి విపత్కర పరిస్థితుల్లో చీని రైతులకు అవినాష్ రెడ్డి దిక్సూచిగా వ్యవహరించారని,కరోనా సమయంలో ఉద్యాన రైతులను ఆదుకున్న ఏకైక నాయకుడు ఎవరు అంటే అవినాష్ రెడ్డి అనే ప్రజలు చెబుతున్నారని, ఇలా పది సంవత్సరాల కాలంలో ఆయన కడప జిల్లాకు చేసిన అభివృద్ధి అంతా ఇంతా కాదు. దేశానికే అవినాష్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రజలు కొనియాడుతున్నారు.

**ది గ్రేట్ లీడర్ వైయస్ అవినాష్ రెడ్డి :** పులివెందుల : రాజకీయ నాయకులలో ది గ్రేట్ లీడర్ వైయస్ అవినాష్ రెడ్డి అని చెప్పవచ్చు.తన నేపథ్యం ఒకసారి పరిశీలిస్తే 1984 ఆగస్టు 27న జన్మించిన అవినాష్ రెడ్డి తన ప్రాథమిక విద్యాభ్యాసం పులివెందులలో కొనసాగింది.చిన్నప్పటి నుంచి చదువు మీద దృష్టి పెట్టిన అవినాష్ రెడ్డి చెన్నైలో ఉండే సెయింట్ జోసెఫ్ కాలేజీలో బిటెక్ డిగ్రీ పూర్తి చేసి ఆ తర్వాత ఇంగ్లండ్లో ఉన్న ప్రఖ్యాతి యూనివర్సిటీ బ్రాంచెస్టర్లో ఎంబీఏ డిగ్రీ పూర్తి చేశారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కావడంతో తన కుటుంబంలో ఉన్న పెద్దల ప్రభావంతో చిన్న వయసులోనే రాజకీయాలకు ఆకర్షితుడై రాజకీయాల్లో ప్రవేశించడమే కాకుండా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అప్తుడయ్యారు. 29 సంవత్సరాల చిన్నవయసులోనే 2014లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంటు సభ్యునిగా 1,90,000 మెజార్టీతో విజయం సాధించారు.నిత్యం ప్రజలతో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ మంచి యువ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రత్యేక హోదా కొరకు 2018లో తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో రెండవసారి పార్లమెంటు సభ్యునిగా 3,80,000 ఓట్ల మెజారిటీతో సంచలన విజయం సాధించారు.

**ప్రజా దర్బార్ :** ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం పులివెందులలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని తరచుగా నిర్వహిస్తున్నారు తెల్లవారుజామున ఉదయం 5 గంటలకు వచ్చి ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారమయ్యే పనులను అప్పటికప్పుడే అధికారులతో చర్చించి పరిష్కారం చేస్తారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వ పెద్దలతో చర్చించి కొంత సమయం తీసుకుని వాటిని కూడా పరిష్కరించడానికి తన వంతు ప్రయత్నం చేస్తారు. ఎంతమంది వచ్చినా వారందరినీ ఆప్యాయంగా పలకరించి కలిసేంతవరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.కనీసం 10 గంటల పాటు నిలబడే ప్రజల వినతులు స్వీకరించి అంతవరకు ఏమి తినకుండా, అకుంఠిత దీక్షతో, పట్టువదలని విక్రమార్కుడిలా ప్రజల సమస్యల పరిష్కారమే నా ముందున్న కర్తవ్యం అనిచాటుకున్న గొప్ప మనసున్న ప్రజా నాయకుడు మన వైయస్ అవినాష్ రెడ్డి. ద్వితీయ శ్రేణి నాయకుల సిఫార్సు లేకుండా సామాన్య ప్రజలు ఎవరైనా తమ సమస్యలను చెప్పుకోవచ్చు. వైయస్ అవినాష్ రెడ్డి ఎంతో ఓర్పుతో, నేర్పు తో ప్రజలతో కలిసి పోతారు. వయసుతో సంబంధం లేకుండా అందర్నీ ఆప్యాయంగా అన్నా అని సంభోదనతో పిలుస్తారు.ఏ మాత్రం భేష జాలకు పోకుండా రాగద్వేషాలకు అతీతంగా ఉంటూ ఇతర పార్టీల వారు వచ్చినా వారిని ఆప్యాయంగా పలకరించే ది గ్రేట్ లీడర్ వైయస్ అవినాష్ రెడ్డి అనడంలో సందేహం లేదు.2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లోముచ్చటగామూడోసారిపార్లమెంట్ సభ్యునిగా మంచి మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధిస్తారనడంలో అతిశయోక్తి లేదన్నది నిజమని ప్రజలు భావిస్తున్నారని రాయల్ పాపన్న తెలియజేశారు

## మాజీ ఉపరాష్ట్రపతిని కలసిన యన్‌ఆర్ఐ టిడీపి సీనియర్ నాయకులు కొల్ల నరసింహనాయుడు



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు నిశుక్రవారం హైదరాబాద్‌లోని తమ నివాసంలో మర్యాద పూర్వకంగా కలసిన యన్ ఆర్ ఐ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్ల నరసింహనాయుడు ఈ సందర్భంగా సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ గల్ఫ్ దేశం అయినా కువైట్ లో తెలుగు వారి సంస్కృతి సంప్రదాయం అం దరరికి తెలియ జేయాలనీ ఉదేశ్యంతోప్రతిసంవత్సరముతెలుగుకళా సమితిఅనే కార్యక్రమం జరుగుతుంది అని ఈ కార్యక్రమంకి కువైట్‌కి ముఖ్య అతిదిగా రావాలని ఆహ్వానం తెలుపుటకు కలిసాను అన్నారు ఈ విషయం మీదమాజీ ఉప రాష్ట్ర పతి యం వెంకయ్య నాయుడు స్పందించి తప్పు కుండా వస్తాను అని అన్నారు

# దివ్యాంగులకు నిత్యవసరసరుకుల పంపిణీ

### దివ్యాంగులకు స్ఫూర్తిప్రదాత వెంకటసుబ్బయ్య - శ్రీకృష్ణదేవరాయ బలిజసంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** తాను వైకల్యంతో బాధపడుతూ కూడా, తన తోటిదివ్యాంగులకు సహాయంచేయాలనే తపనతో, సేవాతత్పరతతో తనకుమార్తె జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, కొంతమంది నిరుపేద వికలాంగులకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విభిన్నప్రతిభావంతుడు రేగడ్డ వెంకటసుబ్బయ్య సమాజానికి స్ఫూర్తి ప్రదాత అని , ఆయనను ఆదర్శంగా తీసుకుని మిగతావారు కూడా వెనుకబడ్డ వర్గాలు , అనాథలు, దివ్యాంగులకు బాసటగా నిలవాలని బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురు ప్రసాద్ పేర్కొన్నారు. వైఎస్సార్ జిల్లా ఎర్రగుంట్ల వాటర్ షెడ్ ప్రాజెక్టులో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న పులివెందులకు చెందిన రేగడ్డ వెంకటసుబ్బయ్య తన కుమార్తె జ్ఞానశ్రీ ప్రథమ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని , పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన జన్మదినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గూడూరు గురుప్రసాద్, రోటరీపురం కౌన్సిలర్ గాజుల బాబయ్య తదితరులు చిన్నారిబర్త్‌డేకేక్‌కట్‌చేసిదివ్యాంగులకు అందించారు.అనంతరం30మందిదివ్యాంగు లకు బియ్యం, నిత్యవసర సరుకులు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్టఅతిథిగా విచ్చేసిన ఎర్రగుంట్ల వాటర్ షెడ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కళ్యాణి, విశ్రాంత లయోలా అధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు జ్ఞానశ్రీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆయురారోగ్యాలతో, మంచివిద్యాబుద్ధులతో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డిరఘునాథరెడ్డి, రోటరీపురం బాబయ్య, పులివెందుల ఉపాధి హామీ పథకం ఏపీడి సుబ్బారెడ్డి,వాటర్‌షెడ్‌ప్రాజెక్ట్‌ఆఫీసర్ రఘునాథరెడ్డి, జూనియర్ ఇంజనీర్ రమాదేవి, ప్రతాప్, వికలాంగులసంఘ కార్యవర్గ సభ్యులు సునీల్ ,గంగయ్య,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర -సాంకేతిక కళాశాలలో ముగిసిన నేషనల్ సెమినార్



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల లో "ఐఐపిఎం బెంగళూరు మరియు ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల, పులివెందుల సంయుక్తంగా"మిల్లెట్స్:పర్యావరణ పునరుజ్జివనము ఆరోగ్యానికి వివిధ విధానాలు " అనే అంశం మీద రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న 'నేషనల్ సెమినార్' ముగిసింది. రెండెవ రోజులో భాగంగా చిరుధాన్యాల గురించి పరిశోధించిన అంశాల మీద మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, తెలంగాణ, వివిధ రాష్ట్రాల సంబందించిన అధ్యాపకులు, పిజి పీ.హెచ్.డి రీసెర్చ్ స్కాలర్స్ కొందరు ఆన్లైన్‌లో మరికొందరు కళాశాలకు స్వయంగా వచ్చి ప్రెసెంటేషన్ ఇచ్చారు. రెండెవ రోజు సెమినార్ ప్రెసెంటేషన్లకు జి.కె.వి.కె. వ్యవసాయ విశ్వవిద్యాలయం, బెంగళూరుకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ టి. వెంకట రెడ్డి ,ఛైర్పర్సన్ గావ్యవహరించారు.ముగింపుకార్యక్రమంలో చిరుధాన్యాల గురించి పరిశోధించిన వివిధ అంశాల మీద ప్రెసెంటేషన్ ఇచ్చినవారికి సర్టిఫికేట్లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ ఎం.ఎస్. బేగ్, ఐఐపిఎం డైరెక్టర్ ప్రతినిధి డాక్టర్ఏ.ఎన్. విజయ కుమార్ , ఎల్.బి.ఐ ఇంచార్జి నజ్మా , సెమినార్ కన్వీనర్ డాక్టర్ నబి రసూల్ , అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ నివేదితకొండేపూడి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రవీణ్, కుమారి పావన దీప్తి, ఎన్విసుబ్బారెడ్డి, కె. సుబ్బా రెడ్డి,కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# వృత్తి విద్యలో మెలుకులతో విద్యార్థినులకు ఉజ్వల భవిష్యత్తు

### – ఒకేషనల్ ఉపాధ్యాయురాలు మాళవిక స్వాతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వృత్తి విద్యలో విద్యార్థినుల్లో మెలుకువలు పెంపొందించడానికే ఇండస్ట్రీ విజిట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం జూనియర్ కళాశాల (బాలికలు) ఒకేషనల్ ఉపాధ్యాయురాలు మాళవిక స్వాతి పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర దేవీ ఆదేశాల మేరకు ఇండస్ట్రీ విజిట్ లో భాగంగా మదనపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేటులోని బీ అప్పియరల్ పరిశ్రమను విద్యార్థినులు సందర్శించారు.ఈ సందర్భంగా మాళవిక స్వాతి మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ సౌజన్యంతో గార్మెంట్ ఇండస్ట్రీస్ ప్రాసెన్ ద్వారా విద్యార్థులను వృత్తి విద్యలో ప్రోత్సహించడంలో భాగంగా టైలరింగ్, స్టిచింగ్ తదితరాల అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఒకేషనల్ శిక్షణకు మంచి డిమాండ్ ఉందని,ఆ శిక్షణ పూర్తి చేస్తే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.ఒకేషనల్,ఓరియంటల్ శిక్షణతో విద్యార్థినులు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయవచ్చునున్నారు.వృత్తి విద్యా ఉత్తీర్ణత్ సర్టిఫికెట్లను పొందవచ్చునన్నారు.భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు లభించనప్పుడు విద్యార్థులు తాము సొంతంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వెసులుబాటు లభిస్తుందన్నారు. విద్యార్థినులకు మెళుకువలు నేర్పడానికిసహకరించినకంపెనీ హెచ్.ఆర్.ఆర్షియాకు కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.మునిసుధారాణి, వై.రూప విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతు బోరు సీజ్ చేయడం వైకాపా అరాచకానికి నిదర్శనం

### టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అర్.జె.వెంకటేష్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గం,గుర్రంకొండ మండలం, అరిగెలవారిపల్లిలో యాదవ కులానికి చెందిన రైతు బోరు రాజకీయ ప్రోద్భలంతో సీజ్ చేయడం దురదృష్టకరమని,దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.శుక్రవారం నిమ్మనపల్లి సర్కిల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఒక రైతు బోరు వేసుకుని పంట పెట్టడం ఎంతో కష్టమైన పని అని అది ఒక రైతుగా తనకు తెలుస్తుందని గుర్తు చేశారు.స్థానిక వైసిపి నాయకుల ప్రోత్బలంతో గుర్రంకొండ మండల తాహసిల్దార్,పోలీసుల సహకారంతో బోరు సీజ్ చేశారని,బాధిత రైతు నాలుగు ఎకరాల బొప్పాయి,రెండు ఎకరాల గడ్డి వేసుకొని పశువుల పెంపకంతో జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు.తెలుగుదేశం సానుభూతి పరుడుగా ఉన్నాడన్న కారణంతో కక్షపూరితంగా వ్యవహరించి అతని బోరును సీజ్ చేసి ఆ రైతు బ్రతుకుని నాశనం చేశారని మండిపడ్డారు.మదనపల్లె బహిరంగ సమావేశంలో ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ బీటీ కళాశాలను యూనివర్సిటీ చేయడానికి క్యాబినెట్ మీటింగ్ అజెండాలో పెడుతున్నామని చెప్పారని క్యాబినెట్ మీటింగులో ఆ ప్రస్తావన లేదని,కడప బెంగళూరు రైల్వే లైన్ అటకెక్కించారని ఈ ప్రాంతానికి ఒక పెద్ద పరిశ్రమ కూడా తీసుకురాలేక పోయారని విమర్శించారు.మదనపల్లికి కేటాయించిన మెడికల్ కళాశాల నిర్మాణం నత్తనడక నడుస్తోందన్నారు.టిడిపి నాయకులు,కార్యకర్తలు,సానుభూతిపరులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని,టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీతో సహా చెల్లిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి అన్వర్ బాషా,మాజీ సర్పంచ్ బద్దెల రాజన్న,రెడ్డప్ప,రామప్పనాయుడు,వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కాదు ఇది దగా డిఎస్సి : డీఎస్సీ పోస్టులు పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలి

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని..



**బద్వేల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అదిగో మెగా డీఎస్సీ ఇదిగో మెగా డీఎస్సీ అంటూ ఊరించి నాలుగున్నర ఏళ్ల తర్వాత నిరుద్యోగులు చెవిలో పువ్వులు పెట్టిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.శుక్రవారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ డీఎస్సీ ప్రతిపాదనని మంత్రిమండలి ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు అయితే గత నాలుగు సంవత్సరాల నుంచి ఊరిస్తూ కేవలం 6100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు ఇప్పటికే మెగా డీఎస్సీ కోసం డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా అనేక రూపాలలో ఆందోళనలు నిర్వహించి చివరకు విద్యాశాఖ మంత్రి ఇల్లు ముట్టడి చలో సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడి విజయవాడలో 36 గంటలపాటునిరాహారదీక్షలు చేపట్టామని వారు తెలిపారు ఈ సందర్భంగా నే వందలాదిమంది డివైఎఫ్ఐ నాయకులు పై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది తప్ప మెగా డీఎస్సీ ప్రకటించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సి అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకొని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయుల సంఖ్య ఇందులో చేర్చి పోస్టులు సంఖ్యపెంచాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండేళ్ల అప్రెంటేషన్ విధానాన్ని తీసుకురా వడం ఏమిటి అని ప్రశ్నించారు ఇది ఎప్పుడో రద్దు చేశారని తిరిగి అప్రెంటేషన్ విధానాన్ని తీసుకురావడం సరికాదన్నారు 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 6 100 పోస్టు భర్తీ అనడం నిరుద్యోగులను మోసం చేయడమే నాలుగు సంవత్సరాల నుంచి పది లక్షల మంది అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీ ని ప్రకటించాలని ఇది దగా డీఎస్సీ అని విమర్శించారు మెగా డీఎస్సీ కోసం ఆందోళనలు కొనసాగుతాయని తెలిపారు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ అదే స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని కోరారు ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఉపాధ్యక్షుడు యు ఆంజనేయులు బద్వేల్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ఎం ఓబుల్ రెడ్డి యు బాల గురయ్యా పాల్గొన్నారు

# అంతర్జాతీయ స్థాయిలో మిట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

### – జపాన్ ఐజు యూనివర్సిటీ ఇంటర్నషిప్ కు ఎంపిక



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆర్టిఫిసిల్ ఇంటలిజెన్స్ విభాగంలో చివరి సంవత్సరం చదువుతున్న చరణ్ తేజ హరీష్ కుమార్ రెడ్డిలు జపాన్‌లోని (ఐజు) విశ్వవిద్యాలయంకి ఇంటర్న్షిప్‌కు ఎంపికయి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ విద్యార్థులు 3 నెలల పరిశోధన ఇంటర్న్‌షిప్ కోసం జపాన్‌కు వెళ్లారని ఆయన అన్నారు.వీరు అక్కడే పనిచేస్తున్న ప్రొఫెసర్ ఉదయ్ కిరణ్ రేజ్ ఆద్వర్యంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్‌మెషిన్ లెర్నింగ్ పై పరిశోధనలు చేస్తారన్నారు. ఎంపికయిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,డీన్ ఇంటర్నేషనల్ డాక్టర్ శ్రీమంత బసు,ఇంటర్నేషనల్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ యు.విజయ లక్ష్మి తదితరులు అభినందనలు తెలియజేశారు.

# డివిజన్ డిఆర్ ఎం వినీత్ సింగ్‌కు వినతిపత్రం



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** గుంతకల్ డివిజన్ డిఆర్ఎం వినీత్ సింగ్ కు వినతి పత్రం అందజేసిన డివిజనల్ రైల్వే బోర్డ సభ్యుడు వై. శామీర్ భాష. యర్రగుంట్ల రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్1లో ఏసీ వెయిటింగ్ హాల్ , ప్లాట్ఫామ్ 1,2లో డిస్ ప్లే కోచ్ ఇండికేషన్, ద్విచక్ర వాహనాల పార్కింగ్ స్థలం పెంపుకు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి పొడిగించాలని వీటివల్ల ప్రయాణికులకు పబ్లిక్ మేలు జరుగుతుందని శామీర్ భాష పేర్కొన్నారు. దివ్యాంగులకు మరియు సీనియర్‌సిటిజన్స్‌కుప్లాట్‌ఫామ్1,2లోలిఫ్ట్ సౌకర్యం కలిగించాలని ఆడీఎంకు వివరించారు. వీటి మీద కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లాలని గుర్తు చేశారు

# 5వ తరగతి,ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

### – ప్రిన్సిపాల్ వసుంధర దేవి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం, చంద్రా కాలనీలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమబాలికల గురుకులజూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ మీడియం 5వ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో (ఎంపీసీ,బైపీసీ) 2024-25 సంవత్సరాలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర దేవీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రవేశ పరీక్ష మార్చి 10వ తేదీన జరుగుతుందని తెలిపారు.5వ తరగతిలో ప్రవేశానికి 2023-24వ విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న వారు అర్హులు అన్నారు.ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఈ విద్యా సంవత్సరంలో 10వతరగతి చదువుతున్నవిద్యార్థినులుఅర్హులనిఆయనతెలిపారు.అన్నమయ్య,కడప జిల్లాల లోఏ ప్రాంతంలోనైనా నివసించేవారు దరఖాస్తు చేసు కోవచ్చున్నారు. 2024 సంవత్సరంలో ప్రవేశాలకు ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశపరీక్ష ద్వారా విద్యార్థినులను ఎంపిక చేయడం జరుగు తుందన్నారు. ఇందుకు ఆన్ లైన్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఏపీబీఆర్ఏజీసెట్. ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ ద్వారా ఈ నెల 23వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు. వివరాలకు8008301021కళాశాలమొబైల్ నెంబరును సంప్రదించాల న్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.



# 32వ వార్డు అభివృద్ధి తమ పాలకమండలి హయాంలోనే

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** 32వ వార్డు అభివృద్ధి తమ పాలకమండలి హయాంలోనే అధికంగా జరిగిందని వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన వార్డులో రోడ్డు, కాల్వల నిర్మాణానికి 11 లక్షలతో ఎమ్మెల్యే, ఛైర్మన్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు ఈ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామని, తమ వార్డు పరిధిలో 60 లక్షల మేర అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటి వరకు నిర్వహించామని, గాంధీ పార్కు, జనరల్ ఫండ్ తో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వివరించారు. తమ వార్డు అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే, ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, పాలకమండలికి ధన్యవాదాలు తెలిపారు. గత కొన్ని రోజులుగా తాను అందుబాటులో లేక పోవడం వలనే ఈ అభివృద్ధి పనులకు ఆలస్యమైందని, వార్డు ప్రజలకు తెలిపారు. తనకు సంబంధం లేని కేసులో తన పేరు చేర్చినందున ముందస్తు బెయిల్ కోసం తాను విజయవాడ వెళ్లానని, ఈ కేసు పూర్తి విచారణ ముగిసే వరకు తనను అరెస్టు చేయకుండా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని తెలిపారు.

# అమర్ జవాన్ సర్కిల్ ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాచమల్లుకు వినతి




**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో అమర్ జవాన్ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు డివిజన్ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు నేట్ల బాల వీరా రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని టిఎస్ఆర్ కల్యాణ మండపంలో డివిజన్ మాజీ సైనికులు,వీర మహిళల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి విచ్చేశారు. ఆయనను సంఘం తరపున ఘనంగా సన్మానించారు. అనంతరం బాల వీరారెడ్డి మాట్లాడుతూ మాజీ సైనిక సంఘానికి ఒక ఆఫీసు నిర్మించు కొనుటకు స్థలము, దేశ రక్షణ కోసం ఏండనక, వాననక,చలిఅనకకుటుంబాలకు పుట్టిన ఊరికి దూరంగా వుంటూ, విధి నిర్వహణలో భాగంగా వీర మరణం పొందిన సైనికులను స్మరించు కొనుటకు ఒక అమర్ జవాన్ సర్కిల్ కావాలని కోరారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను అర్పించిన సైనికుల కోసం జమ్మలమడుగు నుండి మైదు కూరుకు పోయే బైపాస్ టివిఆర్ పెట్రోల్ బంకు వద్ద గల నాలుగు రోడ్ల సర్కిల్ నందు అమరవీరుల స్మారక సర్కిల్ గా త్వరలో చేస్తానని, ఒక ఆఫీసు నిర్మించుకోవడానికి ఐదు సెంట్లు అడిగినందుకు అందుకు ఐదు సెంట్లు కాకుండా 10 సెంట్ల స్థలాన్ని అందిస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పీరయ్య, సెక్రటరీ శంకర్ రెడ్డి, ట్రెజరర్ సాంబశివరెడ్డి, జాయింట్ సెక్రటరీ రమేష్ బాబు, అడ్వైజర్స్ నెల్సన్, ఎల్లయ్య, సభ్యులు సుబ్బారెడ్డి, దస్తగిరి, మోహన్, హుస్సేన్ వలీ తదితరులు పాల్గొన్నారు.



# టెన్త్ ప్రజ్ఞా వికాసం పరీక్షను విజయవంతం చేయండి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్‌లో ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6వ తేదీన పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రజ్ఞ వికాస్ మోడల్ టెస్టు పరీక్షలను జయప్రదం చేయాలని ఎస్.ఎఫ్.ఐ, యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం బద్వేల్ సుందరయ్య భవన్ వద్ద కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, ఎస్ ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి లు మాట్లాడుతూ విద్యార్థులలో పబ్లిక్ పరీక్షలు అంటే భయం పోగొట్టేందుకు ఎస్.ఎఫ్.ఐ, యు.టి.ఎఫ్ ప్రతి సంవత్సరం ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహిస్తూ ఉందని, ఈ పరీక్ష పేపర్ను ప్రముఖ విద్యావేత్త కే.ఎస్ లక్ష్మణరావు తయారు చేయడం జరుగుతుంది. ఈ పరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటుందని తెలుగు 10, హిందీ 10, ఇంగ్లీష్ 20, మ్యాథ్స్ 20, పిఎస్ 10, ఎన్ఎస్ 10, సోషల్ 20 లకు ఉంటుంది. ఈ పరీక్ష ఫిబ్రవరి ఆరో తేదీ 2:00 నుండి 3:30 వరకు ఉంటుంది. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల స్థాయిలో మొదటి మూడు బహుమతులు, జిల్లా స్థాయిలో టాప్ 10 ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. ఈ పరీక్షకు 20 రూపాయలు ఎంట్రీ ఫీజు ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో చదివేటువంటి విద్యార్థులంతా ఈ పరీక్షలను ఉపయోగించుకొని ఈ పరీక్షలలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.మరిన్నివివరాల కొరకు 9110399831, 8978734865ఈ నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్.ఎఫ్.ఐ నాయకులు శ్రీనివాసులు, ముడియం చిన్ని, ఎస్.ఎఫ్.ఐ నాయకులు సిద్ధయ్య, సుహేష్,తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు మౌలిక వసతులు చర్చ వేదిక




## రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం గత 40,50 సంవత్సరాలుగా ఏ విధమైన అభివృద్ధి చెందలేదని కర్మాగారాలరు పంలో గాని, సాగునీటి రూపంలో గాని, మౌలిక వసతుల కల్పనరూపంలో గానీ, విద్య ,వైద్య సౌకర్యాల రూపంలో గాని నష్టపోవడమే గాని అభివృద్ధి చెందింది లేదని చర్చావేదికలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు.ఈ సందర్భంగా చర్చా వేదికలో పాల్గొన్న వారు మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గంలో ఉన్న పాల కర్మాగారం, పశు దాన కేంద్రం మూత పడ్డాయని, నియోజకవర్గంలో నూటికి 70 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ అనుబంధ కర్మాగారాలు గాని, ప్రభుత్వ గోడన్నలు గాని లేవని, రైతుల పొలాలకు నీరు అందించే సాగునీటి ప్రాజెక్టులైన కేసి. కెనాలకు పకృతి కరుణించి వర్షం పూర్తిస్థాయిలో వచ్చినప్పుడు మాత్రమే ప్రాజెక్టు పరిధిలోని రైతులు పూర్తిస్థాయిలో పైరు పెట్టుకునేందుకు అవకాశం ఉందని పకృతి కరుణించకపోతే కరువే దిక్కని అలా కాకుండా ఉండాలంటే కెసి కెనాల్ రైతులకు రాజోలి ప్రాజెక్టును నిర్మించాలని, అలాగే మరో ప్రాజెక్టు అయిన తెలుగు గంగ ప్రాజెక్టు పరిధిలోని డ్యాములలో నీరు ఉన్న రైతుల పొలాలకు పూర్తిస్థాయిలో పంట పొలాలకు కాలువలు లేకపోవడంతో రైతుకు నీరందని పరిస్థితి. అలాగే ఈ ప్రాజెక్టు కూడా పకృతి కరుణించినప్పుడు మాత్రమే రైతుపొలాలకు నీరు మీరు అందుతుంది. అలా కాకుండా పూర్తి స్థాయి నీరు అందాలంటే జోలధరాశి అనే ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేయాలి. వైద్య ఈ భాగంలో అన్ని మండల కేంద్రాలలో ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న కేవలం సూది టాబ్లెట్లకు మాత్రమే పరిమితి ఇతరత్రా వ్యాధి నిర్ధారణ చేసే స్కానింగ్, ఎక్స్ రే లాంటి యంత్ర పరికరాలు లేని పరిస్థితి. మైదుకూరు సామాజిక ప్రభుత్వ వైద్యశాలలో స్కానిగ్, ఎక్స్ రే విభాగానికి డాక్టర్ ఉన్న యంత్ర పరికరాలు లేని పరిస్థితి. నియోజకవర్గంలో ప్రధాన మౌలికవ షతులైన రోడ్లు, డ్రైనేజీ వీధిలైట్లు లాంటి మౌలిక సౌకర్యాలు మండల కేంద్రా లైన ప్రధాన పట్టణాల్లో కూడా సరిగా లేని పరిస్థితి.నియోజకవర్గ కేంద్రమైన మైదుకూరు పట్టణము మున్సిపాలిటీ గా మారి 10 సంవత్సరాలవుతా ఉన్న ప్రభుత్వ పన్నులు ప్రజలపై నూటికి నూరుశతం పెరిగిన మౌలిక సౌకర్యాల కల్పనలో గ్రామపంచాయతీ కన్నా దారుణంగా ఉన్నాయి. కేవలం ఉదయం పూట కశువు క్లీన్ చేసేందుకు మాత్రమే మున్సిపల్ అధికారులు పనిచేస్తున్న పరిస్థితి, వీధిలైట్లు కూడా సరిగా లేని పరిస్థితి.పై సమస్యలపై గత సంవత్సర కాలముగా రైతు సేవా సమితి ఆధ్వర్యంలో ఈ విధరూపాలలో ఆందోళనలు నిర్వహించిన పాలకులు గాని, ప్రభుత్వ అధికారులు కానీ సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి చర్యలు తీసుకొని పరిస్థితి. ఈ చర్చ వేదిక లో నాయకులు మాట్లాడుతూ పై సమస్యల పరిష్కారం కోసం కలిసి కట్టుగా మరిన్ని ప్రజాసంఘాలను, విద్యార్థి, యువ జన సంఘాలను కలుపుకొని ఉద్యమించాలని తీర్మానించుకోవడం జరిగింది.ఈ చర్చా వేదికలో రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణతో పాటు ఎస్ ఐ నాయకులు దువ్వూరు అజయ్ బాబు, ఆర్టిసి రిటైర్డ్ యూనియన్ నాయకులు షామీర్, నాగరాజు, ఆర్మీ రిటైర్డ్ యూనియన్ నాయకులు రామసుబ్బారెడ్డి, విఆర్వో రిటైర్డ్ యూనియన్ నాయకులు పుష్పరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులుమిద్దె వెంకటరమణ, ఆటో యూనియన్ నాయకులు భాష, మక్బుల్, రైతు సేవ సమితి నాయకులుసహదేవుడు,శ్రీనివాసులు, రాజా, జయనంద్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు ఏపీసీసీ అధ్యక్షులు వై యస్ షర్మిల



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు అనే ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల జంతర్ మంతర్ దగ్గర చేస్తున్న ధర్నాకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు స్థానిక జమ్మలమడుగు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నందు ఏపీసిసి అధ్యక్షురాలు చేపట్టిన దీక్షకు మద్దతుగా జమ్మలమడుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నియోజకవర్గ కోఆర్డినేటర్ మంచాల పుష్పరాజు తన సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు టౌన్ ప్రసిడెంట్ పదముత్తం రాజేష్,ఎస్సీ సెల్ సంజయ్,బీసీ సెల్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు శుక్రవారం న్యూ ఢిల్లీఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014ను అమలు చెయ్యాలి. శ్రీమతి. వై.ఎస్. షర్మిలజంతర్ మంతర్, న్యూఢిల్లీ - డా. ఎన్. తులసి రెడ్డి, వై.ఎస్. షర్మిల ఏ.పీ .పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లో పేర్కొన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జంతర్ మంతర్ వద్ద షర్మిల, నాయకులు, భాగస్వాములతో కలిసి నిరసన చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో తక్షణం దృష్టి సారించాల్సిన కీలక అంశాలను ప్రస్తావించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం. జంతర్ మంతర్ వద్ద సమావేశమైన నాయకులు పాల్గొనేవారు తమ ఆందోళనలు డిమాండ్లను వినిపించారు.

# హెూదా కోసం ఢిల్లీలో వైయస్ షర్మిలా రెడ్డి ధర్నా



**రాయచోటి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణలు వ్యతిరేకిస్తూ యువజన హామీలను అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో భారతదేశ రాజధాని ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆమె శుక్రవారం నిర్వహించిన ధర్మాలో అన్నమయ్య డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్, జిల్లాలోని నియోజకవర్గ కేంద్రం మదన పల్లె పట్టణ అధ్యక్షుడు రెడ్డి సాహెబ్ లు పాల్గొన్నట్లు చరవాణి ద్వారాసమాచారాన్నిఅందించారు. రాష్ట్రవిభజనలో ఇచ్చిన హామీలను మనిషికేంద్రం లో బిజెపి ప్రజా వ్యతిరేకల పాలన సాగిస్తుందని,ఆంధ్రప్రదేశ్ పుణ్యం చేస్తుందని పెద్దఎత్తుననినాదాలతోధర్మజరిగిందని,కార్యక్రమంలో మాజీ మంత్రి రఘు వీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి, జెడిశైలం,మయప్పన్‌తోపాటుకాంగ్రెస్‌పార్టీఅన్నివిభాగాల ప్రధాన కార్య దర్శులు, నగర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారని అల్లాబకష్ తెలిపారు.



ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో నందలూరు మండలం, పొత్తపి సచివాలయ ఖో-ఖో బాలుర జట్టు ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. నందలూరు మండల యం.పి.పి.మేడా విజయ భాస్కర్ రెడ్డి , మండల నాయకులు మండల అధికారులు పొత్తపి సచివాలయ ఖో-ఖో బాలుర జట్టుకు అభినందనలు తెలియజేశారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షలు ప్రశాంతంగా జరగాలి



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్, సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం కోర్సులకు సంబంధించి మార్చి 1వ తేదీ నుండి మార్చ్ 20వ తేదీ వరకు పబ్లిక్ థియరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 9 నుండి 12 వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 69 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఆయా కేంద్రాల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలనీ పోలీస్, రెవిన్యూ అధికారులకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీటిని ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ అధికారులకు, అత్యవసర మందులతో పాటు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకుని ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష ప్రారంభానికి అర్థ గంట ముందు నుండి పరీక్ష పూర్తయ్యే వరకు విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేయాలని, విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష సమయాల్లో విద్యార్థులకు రవాణా వ్యవస్థ అనుకూలంగా ఉండేలా ఉదయం 6 నుండి 8 గంటల మధ్యలో బస్సులను అన్ని రూట్లలో నడపాలని, పరీక్ష పూర్తి అయ్యాక కూడా బస్సు సౌకర్యం ఉండేలా చూడాలని ఆర్.టి.సి అధికారులకు ఆదేశించారు. ఆర్.ఐ.ఓ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. ఈ పరీక్షల కోసం 3 ఫ్లైయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను పూర్తిగా మూసి వేయాలని, పరీక్షల నిర్వహణకు రెవెన్యూ, పోలీస్ అధికారుల సహకారం ఎంతైనా అవసరం అని, అందుకోసం సంబందిత శాఖల అధికారులు సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో డీఈవో రాఘవ రెడ్డి, పోలీస్, ఏపీఎస్ ఆర్.టి.సి, విద్యుత్ శాఖల అధికారులు పరీక్షల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



## ముమ్మరంగా ప్రతి ఇంటికి జనసేన - టిడిపి కార్యక్రమం

**– ప్రజలతో మమేకమవుతున్న శ్రీరామ రామాంజనేయులు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతి ఇంటికి జనసేన టిడిపి కార్యక్రమం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో ముమ్మరంగా సాగుతోంది. జనసేన పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం జనసేన–తెలుగుదేశం ప్రచారంలో భాగంగా 51వ రోజైన శుక్రవారం బెంగళూరు బస్టాండు,పటేల్ రోడ్డు సర్కిల్ పరిసర ప్రాంతాల్లో కోలాహలంగా తెలుగుదేశం–జనసేన కార్యకర్తలు ప్రజల మధ్య ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీరామ రామాంజనేయులకు ప్రజలు పూల మాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఉమ్మడి అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజ నేయులు, ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత,పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్ ల అధ్యక్షతన ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా శ్రీరామ రామాంజ నేయులు మాట్లాడుతూ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఇదే ఉత్సాహంతో నియోజవర్గ వ్యాప్తంగా తిరిగి ప్రజలకు జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తామన్నారు. జనసేన టిడిపి ఉమ్మడి కూటమి గెలుపునకు కృషి చేస్తామని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో మదనపల్లి అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించే వారికే పట్టం కడితే నియోజకవర్గమే కాకుండా ఆంధ్ర రాష్ట్ర మొత్తం బాగుపడుతుందన్నారు. ప్రజలు ఆలోచించి జనసేన టిడిపి ఉమ్మడి కూటమికి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దారం హరిప్రసాద్,శ్రీరామ హరిహరన్, వరుణ్ వర్మ,కోట వారి పల్లి ఉదయభాస్కర్,కోటకొండ చంద్రశేఖర్ ,ఆకుల శంకర ,గోపాల్,హర్ష ,ధరణి ,సోను,యాసిన్ చంద్రశేఖర్,పద్మావతి,పెద్దఎత్తున జనసేన తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముద్దాయికి జైలు శిక్ష ,జరిమానా

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆల్కాహోల్ తాగి అటోను నిర్లక్ష్యంగా మరియు ప్రమాదరకరమైన డ్రైవింగ్ చేసిన షేక్ ఖలీల్ భాష, వయస్సు 37 సం,,రాలు, సాదక్ వల్లి, వృత్తి:అటో డ్రైవర్, కులం ముస్లిం, ఇందిరమ్మ కాలనీ, యం జి పురం పంచాయతి, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా అను వ్యక్తికి రాజంపేట జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్. శివశంకర్ 7 రోజుల జైలు శిక్ష .3,000/- జరిమాణ విదించడమైనది. రాజంపేట రూరల్ ఇన్స్పెక్టర్ ఆదేశాలు మేరకు మన్నూరు పోలీస్ స్టేషన్, ఏ యస్ ఐ .సుబ్బయ్య మరియు అతని సిబ్బంది 28.01.2024 వ తేదీన సాయంత్రం రాజంపేట మండలం, కె .బోయనపల్లి గ్రామం, రాజంపేట కడప మెయిన్ రోడ్, అన్నమాచార్య ఇంజినీరింగ్ కాలేజి ముందర వద్ద వాహణాలు తనిఖీ చేస్తూ వుండగా పైన తెలిపిన షేక్ ఖలీల్ భాష అను వ్యక్తి అటోను నిర్లక్ష్యంగా ప్రమాదరకరమైన డ్రైవింగ్ చేస్తూ రాగా సదరు ఆటోను నిలబెట్టి బ్రీతింగ్ అనలైజర్ ద్వారా చెక్ చేయగా ఆల్కాహాల్ కంటెంట్ 357.1 యం జి /100 యంయల్ రావడం వలన సదరు వ్యక్తి మద్యం సేవించినట్లు నిర్ధారించుకొని సదరు వ్యక్తిపై మన్నూరు పి యస్ .22/2024 యూ/సెక్షన్ 184,185 యం వి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడమైనది. శుక్రవారం02.తేదీన రాజశ్రీ రాజంపేట జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పి .శివశంకర్ పైన తెలిపిన షేక్ ఖలీల్ భాష అను వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష .3,000/- రూపాయలు జరిమాణ విదించినారు. కావున ఆల్కహాల్ సేవించి వాహనాలు నడపరాదని పోలీస్ వారు ఒక ప్రకటన లో తెలిపారు.

## తండ్రి ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత ప్రయోజనకరంగా మార్చిన తనయుడు

**– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** తండ్రి ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత ప్రయోజనకరంగా తనయుడు మార్చాడని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక 1వ వార్డులో నిర్వహించిన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురు లబ్ధిదారులకు కార్డులు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టి ఎందరో ప్రాణాలను నిలిపితే ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, చంద్రబాబు నాయుడు అలాగే కొనసాగిస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిమితి పెంచడం, జబ్బులు పెంచడంతో పాటూ మహా నగ రాలలో వైద్యం చేయించుకొనే అవకాశం కల్పించారన్నారు. ఏపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఆరోగ్యశ్రీ పరిమితి 25 లక్షలకు పెంచడంతో పాటూ, జబ్బులను దాదాపు 3000కు పెంచి రాష్ట్రంతో పాటు హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో చికిత్స పొందే సదుపాయం కల్పించిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది చరిత్రాత్మక నిర్ణయమన్నారు. ఆరోగ్యం, విద్య అన్నవి ప్రజలకు ఒక హక్కుగా లభించాలన్నారు. ఈ హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అన్నారు. అందుకనే అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వం ఈ అంశాలపై విశేష కృషి చేసిందని, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వంచేస్తున్న ఖర్చులే దీనికి ఉదాహరణ అన్నారు. దీంట్లో భాగంగానే వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఎవరికి ఎలాంటి వైద్యం అవసరమైనా రూ.25 లక్షల వరకూ చికిత్స ఉచితంగా లభిస్తుందన్న భరోసాఇవ్వాలని, అత్యంత మానవీయ దృక్పథంతో ప్రభుత్వంఈ విషయంలో ముందడుగు వేస్తోందని, వైఎస్సార్ఆరోగ్య శ్రీ కార్డు ఉందంటే ఆ వ్యక్తికి రూ.25లక్షలువరకూవైద్యం ఉచితంగా లభిస్తుందనివివరించారు. ఎవరికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా సరే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీరాష్ట్రఅదనపుకార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్ రెడ్డి, వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్‌గోనాప్రభాకర్‌రెడ్డి,కౌన్సిలర్లు, పట్టణాధ్యక్షులు కామిశెట్టిబాబు, మహిళా పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం...

**వల్లూరు మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి బీజేపీ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రోజు వల్లూరు మండలం వల్లూరు గ్రామంలో గడి కోట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పర్యటించటం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా బీజేపీ చేసిన అభివృద్ధి గురించి ఇంటిఇంటికి వివరిస్తూ డబల్ ఇంజిన్ సర్కార్ అని ఒన్స్ అగైన్ మోడీ అని నినదిస్తూ పర్యటించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ కమలాపురం అసెంబ్లీ కన్వీనర్ గుత్తిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి. కో కన్వీనర్ భరత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి ,చెన్నూర్‌మండలఅధ్యక్షులుభాస్కర్ ప్రతాప్ చింతకొమ్మదిన్నె మండల బీజేపీ నాయకులు, వల్లూరు బీజేపీ నాయకులు పాల్గొనటం జరిగింది..

## కేంద్ర బడ్జెట్లో రాష్టానికి రాయలసీమకు అన్యాయం

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో ఆంధ్ర రాయలసీమకు తీవ్ర అన్యాయం జరిగిందని పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న పేర్కొన్నారు శుక్రవారం లక్కిరెడ్డిపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2024–25 బడ్జెట్లో ఆంధ్ర ప్రదేశ్ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువత ఉక్కు పరిశ్రమ ప్రస్తావన లేక పోవడం చాలా దారుణం అన్నారు. పార్లమెంటు ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని ఏదో పరిశ్రమలు వస్తాయని ఏదో చేస్తారని ఆశలు పెట్టుకున్న ప్రజలు నిరుద్యోగులు నిరాశులయ్యారని ఆయన అన్నారు. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతుందని పలు సర్వేలు చెబుతున్నప్పటికీ నిరుద్యోగుల గురించి ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. అంతా అబద్దాలతో నిండిందన్నారు. రాయలసీమ ఉన్న కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ, కొప్పర్తిలో ఉన్న పరిశ్రమలు, కేంద్రీయ విశ్వవిద్యాలయం,తీవ్ర అన్యాయం చేశారుని సామాన్య పేద మధ్యతరగతి ప్రజలను రైతాంగాన్ని ఈ బడ్జెట్ నిరాశపరచిందని ఏ వర్గానికి ప్రయోజనం చేకూర్చే విధంగా లేదు. వ్యవసాయరంగాన్నిపూర్తిగావిస్మరించారు. కార్పొరేట్ శక్తులకు మరింత ఎదగడానికి ఊతమిచ్చేలా బడ్జెట్ రూపొందించారు వెనకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు ఊసెత్తలేదుని ప్రభుత్వ, ప్రజల ఆస్తులన్నీ అంబానీ ఆదానిలాంటి బడా కార్పొరేటర్లకు కట్టబెట్టడంలో కేంద్ర ప్రభుత్వం ముందు వరుసలో ఉందిని, అన్నమయ్య,కడప




జిల్లాలకు వివిధ ప్రాంతాలకు రైళ్లను అనుసంధానం చేయాలని కొత్త రైళ్లుని వేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారన్నారు. కావున కేంద్ర బడ్జెట్ లో రావలసిన నిధుల పైన రాష్ట్రానికి చెందిన ఎంపీలు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు అన్నమ్మయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతి నక్షత్రం సందర్భంగా నరసింహ స్వామికి పూజలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:**



శ్రీ మహావిష్ణువుల వారి అవతారాలలో ఒకటైన లక్ష్మి నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగామండలంలోని నరసింహాపురం గ్రామంలో, పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి వారి దేవస్థానముల సముదాయంలోని, పట్టణ శివార్లలోని సినీ హబ్ సమీపంలోని మహాలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి ఆలయంలో ఉదయం విశేషంగా పంచామృతాభిషేకం, అలంకరణ, అర్చన హారతులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం స్థానిక రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 2023 - 24 సంవత్సరానికి సంబంధించి మార్చి 1 నుండి మార్చి 20 వరకు అన్నమయ్య జిల్లాలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై ఇంటర్మీడియట్ విద్య, ఏపీఎస్ఆర్టీసీ, పోలీస్, తదితర శాఖ అధికారులతో సమన్వయ కమిటీ తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని, కాపీ ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదని అధికారులను ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి కృష్ణయ్య, జిల్లా జాయింట్ కలెక్టరికి జిల్లాలో జరగబోతున్న ఇంటర్మీడియట్ పరీక్షల గురించి వివరించారు. జిల్లాలో మొత్తం 29833 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబో తున్నారని వీరిలో మొదటి సంవత్సరం 14731 మంది రెండవ సంవత్సరం 15102 మంది విద్యార్థులు పరీక్షలురాయబోతున్నారనితెలిపారు. వివరణాత్మక పరీక్షలు మార్చి 1 నుండి మార్చి 20 వరకు జరగబోతున్నాయని, ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 5 నుండి ఫిబ్రవరి 20 వరకు జరగబోతున్నాయని తెలిపారు. పర్యావరణానికి సంబంధించిన పరీక్షను ఫిబ్రవరి 3వ తారీకు నుంచి ఫిబ్రవరి 23 వ తారీకు కు వాయిదా వేసినట్లుగా తెలిపారు. ఈ పరీక్షలను ఉదయం 9 గంటల నుండి నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుపుతున్నట్లుగా వివరించారు. అనం తరం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు గంట ముందు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ వారు బస్సులను నడపాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త రాదని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో కాపీయింగ్ జరగరాదని పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆ శాఖ వారిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్య, పోలీసు, వైద్య, ఎస్పీడీసీఎల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్యారమ్స్ రాణించిన వెన్నెల విద్యార్థులు

**విద్యార్థులను అభినందించినకరస్పాండెంట్ ప్రవీణ్ అప్పాజీ..**



**కమలాపురం మేజర్ న్యూస్ :** స్థానిక వెన్నెల యూపీ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి క్యారమ్స్ పోటీల్లో రాణించారు. కడప ఎయిర్ పోర్ట్ సమీపంలోని వేదాస్ హైస్కూల్లో నిర్వహించిన వేదాస్ ఉత్సవ్లో శుక్రవారం జిల్లా స్థాయి క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. జూనియర్స్ విభాగంలో కమలాపురం పట్టణానికి చెందిన వెన్నెల యూపీ స్కూల్ విద్యార్థులు వేలంకిని రాజ్, లూర్దు రాజు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. వారిని కరస్పాండెంట్ ప్రవీణ్ అప్పాజీ అభినందించారు. అలాగే స్టేట్, నేషనల్ మీట్లో సైతం రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు..

# రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**యర్రగుంట్ల మేజర్న్యూస్ :** సమాజ్ వాది పార్టీ జిల్లా ప్రెసిడెంట్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జమ్మలమడుగు నియోజకవర్గం పార్టీ ఎద్దుల రమేష్ మండల ఇన్చార్జిలు మెల్ల రాజశేఖర్ ,శీలం ఆనంద్ ముద్దనూరు, యర్రగుంట్ల మండల మహిళా ఇన్చార్జులు లక్ష్మీదేవి గాజుల తులసి చపాటి సరళ లతో మండల గ్రామ ఇంచార్జ్లతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.అనంతరంఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ మిత్రులు ఆంధ్రప్రదేశ్ సోషలిస్ట్ థింకర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మధు యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం రమేష్ మండల స్థాయిలోని, గ్రామస్థాయిలో ఇప్పటికే కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకా పార్టీ బలోపేతం చేస్తామన్నారు.



# 4న జరిగే యాదవుల ఆత్మీయ మహాసభను జయప్రదం చేయండి

**ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్**

**చెన్నూరు మేజర్న్యూస్ :** కమలాపురం నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న యాదవులందరిని ఒక తాటిమీదికి తీసుకువచ్చేందుకు కమలాపురం శాసనసభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4న తిరుపతి బైపాస్ రోడ్డు బచ్చుంపల్లి వద్ద ఉన్న డిఎస్ఆర్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో జరిగే యాదవుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ కోరారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన ఛాంబర్ లో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో యాదవుల ఆత్మీయ మహాసభ నిర్వహించేందుకు వైసీపీ పార్టీకి సంబందించిన యాదవుల నాయకులందరు తీర్మానించారని.కావున ప్రతి గ్రామం నుంచి ప్రతి ఒక్క యాదవులు ఖచ్చితముగా వైసీపీ యాదవుల ఆత్మీయ మహాసభకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

# డిఎస్సీ పోస్టుల సంఖ్య పెంచి, మెగా డిఎస్సీ విడుదల చేయాలి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జీఎస్టీ పోస్టుల సంఖ్య పెంచి మెగా డీఎస్సీ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ యువజన సంఘాల బాధ్యులు వినయ్ కుమార్ అన్నారు శుక్రవారంజమ్మలమడుగు పట్టణ విద్యార్థి , యువజన సంఘాల బాధ్యుడు %ూా%.వినయ్ కుమార్డీఎస్సీ పోస్టుల సంఖ్యను పెంచాలని మెగా డిఎస్సీ విడుదల చేయాలని ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ డీఎస్సీ ప్రతిపాదనని మంత్రి మండలి ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. అయితే గత నాలుగు సంవత్సరాల నుంచి ఊరిస్తూ కేవలం 6100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ఇప్పటికే మెగా డీఎస్సీ కోసం విద్యార్థి యువజన సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించి చివరకు మంత్రి బొత్స సత్యనారాయణ ఇళ్లు ముట్టడి, ఛలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి చేసిందని ఈ సందర్భంగానే వందలాది మంది పై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందే తప్ప మెగా డీఎస్సీ ప్రకటించలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయుల సంఖ్య ఇందులో చేర్చి పోస్టుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండేళ్ళ అప్రెంటిష్ విధానాన్ని తీసుకోరావడం ఎమిటి అని ప్రశ్నించారు ఇది ఎప్పుడో రద్దు చేశారని తిరిగి అప్రెంటి విధానాన్ని తీసుకోరావడం సరికాదన్నారు. 23వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే 6100 పోస్టులు భర్తీ అనడం నిరుద్యోగులను మోసం చేయడమే. నాలుగు సంవత్సరాల నుంచి 10 లక్షల మంది అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురు



చూస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీని ప్రకటించాలని ఇది ఎన్నికల స్టంట్ 6100 డీఎస్సీ అని విమర్శించారు. మెగా డీఎస్సీ కోసం ఆందోళనలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు అదే స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన నాయకుడు వెంకటేష్ పాల్గొన్నారు

# చెన్నూరు తహసీల్దార్గా ప్రకాష్ బాబు

**చెన్నూరు మేజర్న్యూస్:** చెన్నూరు మండలం నూతన తహసీల్దార్ గా ప్రకాష్ బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.సార్వత్రిక ఎన్నికల బదిలీలలో భాగంగా నంద్యాల జిల్లా మిడుతూరు మండలం నుండి చెన్నూరుకు బదిలీపై వచ్చారు.ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ పటాన్ అలీ ఖాన్ ను తిరుపతి జిల్లాకు బదిలీ చేశారు.ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన నూతన తహసీల్దార్ ప్రకాష్ బాబుకు డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణ బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.వీఆర్వోలు సుధీర్ కుమార్, వెంకటసుబ్బయ్య, రసూల్ఆర్ఐసౌజన్య రెవిన్యూ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

